మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
బుధవారం
02-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 208
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, బుధవారం, తిథి : పాడ్యమి ఉ.12.01 వరకు, నక్షత్రం: శ్రవణ, మ :12.58 వరకు, వర్జ్యం: సా.04.28-05.51 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.56-12.48 వరకు, రాహుకాలం: మ.12.22-01.58 వరకు

మణిపూర్‌లో శాంతిభద్రతలే లేవు

యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయింది!

6వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైతే.. ఏడుగురు అరెస్టా..?: సుప్రీం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: మణిపుర్ మహిళలను వివస్త్రలను చేసిన ఊరిలో తిప్పిన ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు నత్తనడకన సాగడంపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు.. 6వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైతే కేవలం ఏడుగురిని అరెస్టు చేస్తారా? అని ప్రశ్నించింది. రాష్ట్రంలో శాంతి భద్రతలే లేవని.. అక్కడి రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయిందని వ్యాఖ్యానించింది. కేసులు దర్యాప్తు చేసే సామర్థ్యమూ మణిపుర్ పోలీసులకు లేదని ..మిగతా 2లో

ఇనార్బిట్ మాల్ దక్షిణాదిలోనే అతిపెద్దది

విశాఖ రూపురేఖలు మారిపోతాయి: సీఎం

ఆణిముత్యం లాంటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం జగన్

రూ.600 కోట్లతో 13 ఎకరాల విస్తీర్ణంలో మాల్ నిర్మాణం..

8 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు

ఫేస్-2 కింద 2.5 లక్షల చదరపు అడుగుల్లో ఐటీ స్పేస్.. మరో 3వేల మందికి ఉపాధి

స్టార్ హోటల్స్ నిర్మించాలని రహేజా గ్రూప్ ఆసక్తిగా ఉంది

రహేజా సంస్థకు అన్ని విధాలుగా సపోర్టు చేస్తాం

ఒక్క ఫోన్‌కాల్‌తో అందుబాటులో ఉంటాం : సీఎం జగన్

విశాఖపట్నం, ఆగస్టు 1 (మనం న్యూస్):

విశాఖపట్నం అభివృద్ధికి మరింత దోహదపడుతూ, మరింత మంచి జరిగిస్తూ ఆణిముత్యంలా నిలిచిపోయే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మాల్ నిర్మాణానికి విశాఖ వేదిక అయ్యింది. విశాఖ నగరం రూపురేఖలు మార్చే గొప్ప ప్రాజెక్టుగా ఇది నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం ఉదయం విశాఖపట్నానికి చేరుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు నేతలు, కార్యకర్తలు, ప్రజలు పూలవర్షంతో స్వాగతం పలికారు. విశాఖ నగరంలోని కైలాసపురం వద్ద రూ.600 కోట్లతో రహేజా గ్రూప్ నిర్మిస్తున్న దక్షిణ భారత అతిపెద్ద ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి సీఎం వైయస్ జగన్ శంకుస్థాపన చేశారు. ఈ మాల్ ద్వారా ప్రత్యక్షంగా, ..మిగతా 2లో

ఒకే వేదికపై మోదీ-పవార్..

'లోకమాన్య తిలక్' అవార్డు స్వీకరించిన ప్రధాని 2

స్వార్థ ప్రయోజనాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ చేస్తే.. ఆ భారం ప్రజలపైనే..!

పరస్పర విశ్వాసం లేని చోట అభివృద్ధి అసాధ్యం : ప్రధాని మోదీ

పట్టువిడుపని విపక్షం

ఉభయ సభలు వాయిదా

ఆగస్టు 8న 'అవిశ్వాసం'పై పార్లమెంట్‌లో చర్చ

వివరాలు.. 2లో

శుక్రగ్రహం మీదకు వెయ్యి మందిని పంపిస్తాం

ఓషన్‌గేట్ సహ వ్యవస్థాపకుడు

వివరాలు.. 2లో

అనారోగ్య బాధితులకు

సీఎం భరోసా..

2

సీఎంతో నీతి ఆయోగ్ ప్రతినిధుల బృందం భేటీ

రాయలసీమ ప్రాజెక్ట్‌లపై మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు 5

భక్తులకు దివ్యానుభూతి కల్పించేలా మ్యూజియం అభివృద్ధి

2

హథీరాం జీ మఠం మహంతుపై చర్యలు

6న అన్నవరం నుండి ధర్మ ప్రచారం ప్రారంభం

శ్రీవాణి ట్రస్టు నిధులతో 1917 దేవాలయాల నిర్మాణాలు

రొటేషన్‌పై ఉద్యోగుల విధుల కేటాయింపు

దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

అమరావతి, ఆగస్టు 1 (మనం న్యూస్): తిరుపతి హథీరాంజీ మఠానికి గతంలో మహంతుగా ఉన్న అర్జున్ దాస్ అనే వ్యక్తి పలు అక్రమాలకు పాల్పడినట్లు త్రిసభ్య కమిటీ పలు ఆధారాలతో ధృవీకరించిన నేపథ్యంలో ఆ మహంతుపై తదుపరి చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ధార్మిక పరిషత్ నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ప్రతి వారం మాదిరిగానే నేడు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యకలాపాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తిరుపతి హథీరాం జీమఠానికి గతంలో మహంతుగా ఉన్న అర్జున్ దాస్ అనే వ్యక్తి అనేక అక్రమాలకు పాల్పడినట్లు, మఠం ఆస్తుల్ని లీజులకు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్టు, కోట్లాది రూపాయల ఆస్తుల్ని అన్యాక్రాంతం చేసినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అయితే ఈ ఆరోపణలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి హథీరాంజీ మఠంపై ఎలాంటి హక్కులు లేవని అర్జున్ దాస్ గతంలో కోర్టు కెళ్లారన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు రాష్ట్ర ..మిగతా 6లో

పవన్ కళ్యాణ్‌పై సినిమా తీస్తా

బ్రో సినిమాలో నన్ను అపహాస్యం చేసేలా పాత్ర

పెళ్లిళ్లు పెటాకులు, నిత్యపెళ్లికొడుకు లాంటి టైటిళ్లు

పవన్ తీరుపై మండిపడ్డ మంత్రి అంబటి

విజయవాడ, ఆగస్టు 1 (మనం న్యూస్): జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై బయోపిక్ తీస్తానని మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ అందరు భార్యల పిల్లలతో పాటు మహిళా లోకం అతడికి గుణపాఠం చెబుతారని.. సినిమా వర్క్ మొదలైందన్నారు. కొందరు నటీనటులను సంప్రదించామన్న ఆయన.. నిత్యపెళ్లి కొడుకు, ..మిగతా 2లో

సీఎం జగన్ సీమ ద్రోహి

రాయలసీమ కోసం జగన్ ఏనాడైనా పని చేశారా?

రివర్స్ టెండర్ల పేరుతో రాయలసీమ ప్రాజెక్టులను నాశనం చేశారు

ఎత్తిపోతల పేరుతో సీఎం ఆడేవి అన్నీ డ్రామాలే

ఎన్టీఆర్ వచ్చాకే సీమ దశ మారింది

తెలుగుగంగతో నీటి సమస్యకు చెక్ పడింది

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి

కర్నూలు జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటన

టీడీపీ అధికారంలోకి వచ్చాక నూతన విద్యుత్ పాలసీ తీసుకొస్తాం.. విద్యుత్ ఛార్జీలు తగ్గించే బాధ్యత నాది. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. యువగళం సూపర్ హిట్ అయింది.. యువతలో చైతన్యం వచ్చింది. టీడీపీ ప్రభుత్వం వచ్చాక 20 లక్షల కంటే ఎక్కువ ఉద్యోగాలు ఇస్తాం. జాబు రావాలంటే.. బాబు రావాల్సిందే. నాసిరకం మద్యం సరఫరాతో పేదల రక్తం తాగుతున్నారు. పాతమద్యం విధానం తెచ్చి ధరలు తగ్గిస్తాం. నాసిరకం మద్యం నుంచి విముక్తి కల్పిస్తాం. రాయలసీమ కోసం జగన్ ఏనాడైనా పనిచేశారా? సీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. రాయలసీమలో మేం రూ.12,400 కోట్లు ఖర్చు పెట్టాం. సీమ ద్రోహి జగన్ ఖర్చు చేసింది రూ.2వేల కోట్లే. సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరి ప్రకటించాలని వచ్చా. ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసిన ఘనత జగన్ది. రోడ్డుకు మట్టి వేయలేరు కానీ.. 3 రాజధానులు కడతారట. ఒక రాజధానిని నాశనం చేసి 3 రాజధానులంటున్నారు. మన రాజధాని ఏదంటే చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నాం. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా జగన్ తీసుకొచ్చారా? జగన్.. పరదాల మాటున కాదు.. ధైర్యం ఉంటే ప్రజల్లోకి రావాలి. వైసీపీను భూస్థాపితం చేస్తే తప్ప మనకు న్యాయం జరగదు..

- చంద్రబాబు

పూర్తి వివరాలు.. 6లో

మంచిమాట

ప్రతి పరిచయం జీవితాంతం మనతో ఉండకపోవచ్చు కానీ.. ఒక జ్ఞాపకంగా మాత్రం జీవితాంతం మనతోనే ఉంటుంది.. అది మధుర జ్ఞాపకమైనా చేదు అనుభవం అయినా..

శుభోదయం

శ్రీవారి ఆలయంలో వైభవంగా అధిక మాసం శ్రావణ పౌర్ణమి పౌర్ణమి గరుడ సేవ

తిరుమల, ఆగస్టు 1 (మనం న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. వాహన సేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

మణిపుర్‌లో శాంతిభద్రతలే లేవు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. వీటిపై పూర్తి వివరాలతో రాష్ట్ర డీజీపీ వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాలని ఆదేశిస్తూ ఆగస్టు 7కు విచారణ వాయిదా వేసింది. మణిపుర్ అమానుష ఘటనలపై రెండోరోజు (మంగళవారం) వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. పోలీసుల తీరుపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'రాష్ట్ర పోలీసులు నియంత్రణ కోల్పోయారు. వారికి దర్యాప్తు చేసే సామర్థ్యం లేదు. అక్కడ శాంతిభద్రతలు అసలే లేవు. ఒకవేళ శాంతిభద్రతల యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించకపోతే ప్రజలకు ఏం ప్రయోజనం..? సాయుధ మూకకు ఆ మహిళలను అప్పగించిన వారిని (పోలీసులను) రాష్ట్ర పోలీసులు ప్రశ్నించారా.? శాంతిభద్రతల పరిస్థితిపై రాష్ట్ర పోలీసులు నియంత్రణ కోల్పోయారు. గడిచిన రెండు నెలలుగా అక్కడ శాంతిభద్రతలు, రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. దర్యాప్తు కూడా చాలా నెమ్మదిగా సాగుతోంది' అని సుప్రీం ధర్మాసనం ఆక్షేపించింది. ఎఫ్ఐఆర్‌లలో ఎంతమంది నిందితులు ఉన్నారు? వారి అరెస్టుకు తీసుకున్న చర్యలేంటి..? అనే విషయాలను తెలుసుకోవాలని భావిస్తున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. మణిపుర్ హింసకు సంబంధించి దాఖలైన విజ్ఞప్తులపై సోమవారం విచారణ జరుపుతామని.. ఆరోజు రాష్ట్ర డీజీపీ వ్యక్తిగతంగా కోర్టులో హాజరుకావాలని సమన్లు జారీచేసింది. మరోవైపు భారీ స్థాయిలో నమోదైన ఎఫ్ఐఆర్లను ప్రస్తావిస్తూ.. దర్యాప్తునకు మౌలిక వసతులు ఏమేరకు ఉన్నాయని సీబీఐని కూడా సుప్రీం కోర్టు అడిగింది.

6వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైతే.. ఏడుగురు అరెస్టా?

ఇదే విషయంపై అంతకుముందు కేంద్రం, మణిపుర్ తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. మహిళలను వివస్త్రలను చేసిన కేసుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. మణిపుర్ హింసకు సంబంధించి మొత్తంగా ఇప్పటివరకు 6523 ఎఫ్ఐఆర్లు నమోదైనట్టు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో 11కేసులు ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసిన అంశానికి సంబంధించినవని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేశామన్నారు. వాటిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం.. కేవలం ఒకటి రెండు కేసుల్లో మినహా మిగతా వాటిలో అరెస్టుల మాటేంటి? ఆరువేల ఎఫ్ఐఆర్లు నమోదైతే ఏడుగురిని అరెస్టు చేస్తారా..? అని ప్రశ్నించగా సొలిసిటర్ జనరల్ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో పోలీసుల తీరుపై సుప్రీం కోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేసింది. దీనిపై సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ.. దర్యాప్తులో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకుంటామని.. 11 ఎఫ్ఐఆర్లను సీబీఐకి బదిలీ చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని విన్నవించారు.

శుక్ర గ్రహం మీదకు వెయ్యి మందిని పంపిస్తాం

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : శుక్ర గ్రహం మీదకు 2050 కల్లా వెయ్యి మందిని పంపించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నానని ఓషన్‌గేట్ సహ వ్యవస్థాపకుడు గిల్లెర్మో సోహ్నన్ పేర్కొన్నారు. ఓషన్‌గేట్ జలాంతర్గామిలో టైటానిక్‌ను చూసేందుకు వెళ్లిన కొందరు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదం జరిగిందని అక్కడే ఆగిపోకూడదని, ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని గిల్లెర్మో అన్నారు. అయితే శుక్రుడిపైకి వెళ్లే ప్రాజెక్టుకు ఓషన్‌గేట్‌కు సంబంధం లేదని, తన 'హ్యూమన్ 2 వీనస్' అనే మరో సంస్థ ద్వారా ఆ ప్రాజెక్టును చేపడుతున్నట్లు గిల్లెర్మో వెల్లడించారు. ఈ నూతన సంస్థకు ఆయన వ్యవస్థాపకుడిగా, చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. శుక్రుడి వాతావరణంలో మానవుల శాశ్వత ఉనికిని స్థాపించే దిశగా అడుగులు వేస్తున్నామని గిల్లెర్మో చెప్పారు. ఓషన్‌గేట్, టైటాన్, స్టాక్‌టన్ను మర్చిపోయి ముందడుగు వేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రుడి వాతావరణం మానవ మనుగడకు కొంత అనుకూలంగా ఉన్నట్లు ఇప్పటికే నాసా పరిశోధనల్లో వెల్లడైందన్నారు. అక్కడ ఉష్ణోగ్రత, పీడనం తక్కువగానే ఉందని తెలిపారు. 'హ్యూమన్ 2 వీనస్' వెబ్‌సైట్ కూడా శుక్రుడిపై నివాసం ఎందుకు సానుకూలమో పేర్కొంది. అక్కడ గురుత్వాకర్షణశక్తి భూమితో సమానంగా ఉంటుంది. ఉష్ణోగ్రత 0-50 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉండటం వల్ల తాగడానికి నీరు లభిస్తుంది. రేడియేషన్ నుంచి రక్షణ దొరకుతుంది. పీడనం సైతం భూమిని పోలి ఉందని ఆ వెబ్‌సైట్ వెల్లడించింది. అయితే ఈ గ్రహంలో కార్బన్ డై ఆక్సైడ్ అధికంగా ఉందని, మేఘాలు సల్ఫ్యూరిక్ ఆమ్లంతో నిండిపోయాయని ప్రతికూల వాతావరణ విషయాల గురించి స్పష్టం చేసింది.

భక్తులకు దివ్యానుభూతి కల్పించేలా మ్యూజియం అభివృద్ధి

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుపతి(టీటీడీ), ఆగస్టు 1 (మనం న్యూస్): తిరుమల ఎస్వీ మ్యూజియంలోకి అడుగుపెట్టే భక్తులకు సాక్షాత్తు తాము శ్రీవారి ఆలయంలో ఉన్నామనే ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా మ్యూజియం పనులు పూర్తి చేయాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి కోరారు. టీటీడీ పరిపాలన భవనంలో మంగళవారం ఆయన టిసిఎస్, మ్యాప్ సంస్థల అధికారులు, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మ్యూజియం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. మ్యూజియంలోని ఒకటో జోన్లో ఆలయ అనుభూతి కల్పించే పనులు, రెండో జోన్లో అన్నమయ్య గ్యాలరీ, ధ్యానమందిరం, స్వామివారి ఆభరణాలు, నాణేలు, పురాతన వస్తువులు హోలోగ్రామ్ టెక్నాలజీతో ప్రదర్శించే ఏర్పాటు చేయాలన్నారు. ఆభరణాల 3డి ఇమేజింగ్ ద్వారా భక్తులు తాము స్వామివారి నిజమైన ఆభరణాలు చూస్తున్నామనే అనుభూతి కల్పించాలని చెప్పారు. మూడో జోన్లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కళ్లకు కట్టినట్టు కనిపించేలా అందరూ సమష్టి కృషి చేయాలని సూచించారు. ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు సందర్శించే మ్యూజియం పనుల్లో నిమగ్నమైనవారు మనసు లగ్నం చేసి భక్తితో పని చేయాలని కోరారు. టిసిఎస్, మ్యాప్ సంస్థల ప్రతినిధులు మ్యూజియం అభివృద్ధికి సంబంధించిన డిజైన్లపై పవర్పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వేద వర్సిటీ విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, శ్రీవారి ఆలయ అర్చకులు రామకృష్ణ దీక్షితులు, మ్యూజియం నిపుణులు ప్రొఫెసర్ కులకర్ణి, శివనాగిరెడ్డి, ఎవిఎస్.రెడ్డి, మ్యూజియం ఆర్కిటెక్ట్ శరత్, మ్యాప్ సిస్టమ్స్ అధికారి శరణ్,టిసిఎస్ ప్రోగ్రామ్ డైరెక్టర్ భీమశేఖర్, పాల్గొన్నారు.

ఇనార్బిట్ మాల్ దక్షిణాదిలోనే అతిపెద్దది

(మొదటిపేజీ తరువాయి)

పరోక్షంగా 8 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం వైయస్ జగన్ మాట్లాడాతూ.. దాదాపు 17 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 13 ఎకరాల్లో ఇనార్బిట్ మాల్ నిర్మాణం జరుగుతుంది. ఇదే ఇనార్బిట్ మాల్ రహేజా గ్రూప్ హైదరాబాద్‌లో 7-8 ఎకరాల్లో కడితే.. విశాఖలో ఏకంగా 13 ఎకరాల్లో నిర్మిస్తోంది. ఈ కార్యక్రమాన్ని సాధ్యం చేసిన నీల్ రహేజా, సీఈవో రజినీశ్ మహజన్, సీవోవో శ్రవణ్‌కుమార్‌లకు మనస్ఫూర్తిగా నా తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మాల్ నిర్మాణం మన విశాఖలో జరుగుతుంది. రూ.600 కోట్లతో ఇనార్బిట్ మాల్ నిర్మిస్తున్నారు. అంతేకాకుండా ఈ మాల్ ద్వారా మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 13 ఎకరాల్లో మాల్ నిర్మాణం జరిగిన తరువాత మిగిలిన 4 ఎకరాల్లో రాబోయే రోజుల్లో ఫేస్-2 కింద ఐటీ స్పేస్ క్రియేట్ చేయనున్నారు. ఇంటర్నేషనల్ స్టాండెడ్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. వీటన్నింటి ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగు అవుతాయి. 2.5 లక్షల ఎస్ఎఫ్టీలో ఐటీ స్పేస్ రావడంతో కనీసం మరో 3 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖను గ్లోబల్ చాట్లో పెట్టడంలో ఉపయోగపడే కార్యక్రమాలు. ఇటీవల విశాఖలో అదానీ డేటా పార్కు, ఐటీ స్పేస్‌కు శంకుస్థాపనలు చేశాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అదే రోజు భూమిపూజ చేశాం. ఉత్తరాంధ్ర ప్రాంత రూపురేఖలు మార్చే విధంగా మూలపేటలో పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం. ఇవన్నీ రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చబోయే గొప్ప అడుగులు. ఆ కోవలోనే దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద మాల్ నిర్మాణం విశాఖలో జరుగుతుంది. ఇవే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల్లో 5స్టార్ హోటల్స్ నిర్మించిన సంస్థలు మన విశాఖలో పెట్టుబడులు పెట్టాయి. మన రాష్ట్రంలో రాజ్ విల్లాస్ మాదిరిగా ఇటీవల ఒబేరాయ్ సంస్థ సూపర్ లెగ్జరీ రిసారట్స్ నిర్మాణానికి భూమిపూజ చేశాం. మైఫేర్ సంస్థ 7స్టార్ లెగ్జరీ రిసార్ట్ నిర్మించబోతుంది. అదే కోవలో మాకు కూడా సపోర్టు చేస్తే మేమూ లెగ్జరీ రిసారట్స్ నిర్మిస్తామని నీల్ రహేజా ఆసక్తి చూపారు. రాబోయే రోజుల్లో రహేజా గ్రూప్ కూడా 7స్టార్ లెగ్జరీ రిసారట్స్ నిర్మించనున్నారు. రహేజా సంస్థకు అన్ని విధాలుగా సపోర్టు చేస్తాం. ఒక్క ఫోన్‌కాల్ దూరంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది. వీటన్నింటి ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారనున్నాయి. హిందూపూర్‌లో కూడా 350 ఎకరాలకు సంబంధించిన ప్రాజెక్టులో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ పార్కు ద్వారా 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రాజెక్టుకు అన్ని రకాలుగా అడుగులు ముందుకువేశాం. ఆ ప్రాజెక్టుకు సపోర్టు చేస్తే యుద్ధప్రాతిపదికన టేకప్ చేస్తామని చెప్పారు. దానికి సంపూర్ణ సహకారాలు అందిస్తాం' అని సీఎం వైయస్ జగన్ అన్నారు.

సీఎం జగన్‌తో నీతి ఆయోగ్ ప్రతినిధుల బృందం భేటీ

అమరావతి, ఆగస్టు 1 (మనం న్యూస్): నగరీకరణ, పారిశ్రామికీకరణ అంశాల్లో దేశంలో ఎంపిక చేసిన 4 నగరాల్లో విశాఖకు చోటు కల్పించడం శుభపరిణామమని సీఎం జగన్ అన్నారు. జగన్‌తో నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రాధ, నీతి ఆయోగ్ ప్రతినిధుల బృందం పార్థసారథి రెడ్డి, నేహా శ్రీవాత్సవ, అభిషేక్ బేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు వివరించారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి నీతి ఆయోగ్ ప్రతినిధులతో చర్చించిన సీఎం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, సీపోర్ట్ కనెక్టివిటీ రోడ్, ఆదానీ డేటా సెంటర్, మూలపేట పోర్టు, ఇనార్బిట్ మాల్, సబ్‌మెరైన్ మ్యూజియం ఇలా అనేక విధాలుగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసి అంతర్జాతీయంగా, ప్రపంచ పటంలో పెట్టే ప్రయత్నాన్ని తమ ప్రభుత్వం చేస్తుందన్నారు. అంతేకాక ఏపీలో నూతనంగా నిర్మిస్తున్న సీపోర్టులు, వ్యవసాయం, వైద్య ఆరోగ్యరంగం, విద్యారంగం, నాడు నేడు, నవరత్నాలు, ఆర్బీకేలు, గ్రామ, వార్డు సచివాలయాలు ఇలా ప్రతి విషయంలో కూడా ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వాటి ఫలితాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, ప్రభుత్వ పనితీరును అభినందించిన నీతి ఆయోగ్ బృందం. ఇదంతా కూడా డాక్యుమెంటరీ రూపంలో తమకు అందజేయాలని సీఎంను కోరిన నీతిఆయోగ్ టీమ్. ఏపీకి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడి. సమావేశంలో ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి గిరిజా శంకర్ పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు సీఎం భరోసా..

విశాఖ: ముఖ్యమంత్రి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు కష్టం వచ్చిందని సీఎం జగన్‌ను కలిసిన బాధితులకు తానున్నానంటూ భరోసా కల్పించారు. మంగళవారం విశాఖ పర్యటనలో భాగంగా సీఎం జగన్ ఇనార్బిట్ మాల్‌కు చేరుకున్న క్రమంలో అక్కడ ఆర్థోపెడిక్ సమస్యతో బాధపడుతున్న గవిడి ఢిల్లీశ్వరరావు(19) తన తల్లి సంతోషితో కలిసి వేచి ఉన్నాడు. ఈ విషయం సీఎం జగన్ దృష్టికి రావడంతో అతన్ని పరామర్శించారు. తన కుమారుడు పుట్టుకతో ఆర్థోపెడిక్ సమస్యతో బాధపడుతున్నాడని సీఎం జగన్‌కు బాధితుని తల్లి సంతోషి తెలిపారు. వారి సమస్యను విన్న సీఎం జగన్ గవిడి ఢిల్లీశ్వరరావుకి వైద్య సేవలు నిమిత్తం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జునను ఆదేశించగా తక్షణమే వైద్య సేవలు నిమిత్తం లక్ష రూపాయల చెక్కును అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మరో బాధితుడు మోహన్(17)ను కూడా ఇన్‌ఆర్బిట్ మాల్ వద్దే సీఎం జగన్ పరామర్శించారు. ఆ యువకుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెందుర్తి మండలం వేపగుంటకు చేందిన వీరవల్లి మోహన్ తాను 4వ అంతస్తూ నుండి పడిపోయానని, వెన్నపూస దెబ్బ తిన్నదని ఆరోగ్య శ్రీలో వైద్యం పొందినట్లు తెలిపారు. ఇంకా కోలుకోలేదని, వైద్య సేవల నిమిత్తం సహాయం కోరగా ముఖ్యమంత్రి స్పందిచి ఫిజియో థెరపీ వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున వీరవల్లి మోహన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

పార్లమెంట్‌లో పట్టువిడువని విపక్షం..

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను మణి పుర్ అంశం కుదిపేస్తోంది. మణిపూర్‌పై చర్చతోపాటు, ప్రధాని ప్రకట నకు ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం మరోసారి ఉభయ సభలు వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన తర్వాత కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ప్రకటన చేశారు. 'బిల్లును హోంశాఖ నిబంధనలకు అనుగుణంగా రూపొందించింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైందని కేజ్రీవాల్ బృందం గుర్తుంచుకోవాలి' అని అన్నారు. ఈ క్రమంలో మణిపుర్ అంశంపై చర్చకు ఇండియా కూటమి సభ్యులు పట్టుబడుతూ.. నినాదాలు చేయడం తో, సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన చేశారు. రాజ్యసభలో సైతం ఇది పరిస్థితి తలెత్తింది. సభ ప్రారంభం కాగానే.. మణిపుర్ ఘటనపై చర్చ జరగాలని, ప్రధాని సభలో ప్రకటన చేయాలని ప్రతిపక్ష కూటమి సభ్యులు నినాదాలు చేశారు. ఒకే అంశంపై చర్చకు పట్టుబడుతూ సభ కు అంతరాయం కలిగించొద్దని ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ విపక్ష సభ్యులకు సూచించారు. మణిపుర్ అంశంపై నిన్న చర్చ జరగాల్సి ఉందని, అది జరగలేదని తెలిపారు. ఈ క్రమంలో విపక్ష కూటమి సభ్యులు నినా దాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.

ఆగస్టు 8న 'అవిశ్వాసం'పై పార్లమెంట్‌లో చర్చ..

విపక్ష ఎంపీలు ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మా నంపై చర్చించేందుకు తేదీలు ఖరారయ్యాయి. ఆగస్టు 8 నుంచి మూడు రోజుల పాటు చర్చ జరగనుంది. ఆగస్టు 10వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. లోక్‌సభ సభా వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపుర్లో జాతుల మధ్య వైరం జరుగుతోంది. దానిపై ప్రకటన చేసేం దుకు మోదీ పార్లమెంట్‌కు రావాలని గత కొద్దిరోజులుగా విపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. దీనిపై హోం మంత్రి అమిత్ షా బదులిస్తారని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ప్రతిపక్ష సభ్యులు వెనక్కి తగ్గలేదు. ఈ కీలక అంశంపై ప్రధానే స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే విపక్షాలు అవిశ్వాస అస్త్రాన్ని ఉపయోగించాయి. లోక్‌సభలో అధికార ఎన్డీఏ కూటమికి పూర్తి స్థాయి మెజార్టీ ఉంది. విపక్షాల కూటమి ఇండియాకు 144 మంది సభ్యులు ఉన్నారు. ఈ తీర్మానంపై విజయం సాధించడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ.. మణిపూర్‌పై ప్రధాని స్పందించాలనే లక్ష్యంతోనే దీనిని ప్రవేశపెట్టారు. అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు చేపట్టకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోం దని ఇదివరకు విపక్షాలు చేసిన ఆరోపణలను బీజేపీ ఖండించింది. తమకు మూడింట రెండొంతుల మెజారిటీ ఉందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందే అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టాలనే నిబంధనేమీ లేదని, 10 రోజుల్లోగా ఎప్పుడైనా చేపట్టవచ్చని చెప్పారు.

పవన్ కళ్యాణ్‌పై సినిమా తీస్తా

(మొదటిపేజీ తరువాయి)

పెళ్లిళ్లు పెటాకులు, తాళి ఎగతాళి, మూడు ముళ్లు ఆరు పెళ్లిళ్లు, బహుభార్యా ప్రావీణ్యుడు, మ్యారేజెస్ రిలేషన్స్ అఫెండర్, 'అయిన పెళ్లిళ్లెన్నో పోయిన చెప్పులు ఎన్నో' అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు తమకు మంచి టైటిల్ సూచించినా పరిశీలిస్తామని, ప్రజాదరణ తమకు ముఖ్యమన్నారు. అసలే ఎన్నికలు వస్తున్నాయి, సాధ్యమైనంత త్వరగా పవన్ పై సినిమాను పూర్తి చేస్తామని చెప్పారు. తనను కించపరచాలని బ్రో సినిమాలో ఉద్దేశపూర్వకంగా శ్యాంబాబు పాత్ర క్రియేట్ చేశారని మరోసారి ఆరోపించారు. ఇలాంటి సినిమాలు చూస్తే జనాలు ఆదరించరని, ఇకనుంచి పవన్ సినిమాలు సక్సెస్ అయ్యే ఛాన్స్ లేదని వ్యాఖ్యానించారు. అయితే ఎవర్ని పడితే వార్ని కెలికితే గుణపాఠం తప్పదు అంటూ సినిమా రంగాన్ని అంబటి హెచ్చరించారు. బ్రో సినిమాలో శ్యాంబాబు అనే పాత్రను పవన్ కళ్యాణ్ దూషించి, కించపరిచేలా క్యారెక్టర్ ను క్రియేట్ చేశారని మంత్రి అంబటి అన్నారు. సినిమా కలెక్షన్లు తగ్గుతున్నాయి కనుక సినిమాపై కాంట్రవర్సీ చేయడంపై మూవీ యూనిట్ ఫోకస్ చేసిందని ఎద్దేవా చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన బ్రో సినిమా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. సినిమాకు 65 నుంచి 70 కోట్లు వరకు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. సినిమాపై ఫోకస్ చేయకుండా, కొందరు వ్యక్తులను టార్గెట్ చేసి సినిమా తీస్తే ఫోకస్ పోయి కమర్షియల్ హిట్ అవ్వదన్నారు. త్రివిక్రమ్, పవన్ కళ్యాణ్ కూర్చుని ఓ సీన్ క్రియేట్ చేసి ఆనందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. వారాహి అమ్మవారిని తన కాలు కింద ఉండేలా వాహనాన్ని తీసుకొచ్చిన రోజే పవన్ కళ్యాణ్ పతనం మొదలవుతుందని గతంలోనే చెప్పానన్నారు. పవన్ రాజకీయంగా సినిమాలు చేస్తే ఓకే, కానీ ఎంటర్ టైన్మెంట్ పేరుతో సినిమాలు తీస్తూ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని క్యారెక్టర్స్ తీసుకురావడం మంచిది కాదని అంబటి సూచించారు. నీతి, నిజాయితీపరుడు పవన్ బ్రో సినిమాకు తీసుకున్న రెమ్యూనరేషన్ ఎంత తీసుకున్నారో చెప్పాలన్నారు. దీనిపై ఎంత పన్ను చెల్లించారో చెప్పాలని పవన్ ను డిమాండ్ చేశారు. ఒక్క రోజు రూ.2 కోట్ల పారితోషికం తీసుకునే వ్యక్తి అయితే పవన్ దాదాపు 40రోజులు షూటింగ్‌లో పాల్గొన్నట్లయితే రూ.80 కోట్లు ఆయన తీసుకుని ఉండొచ్చు.. అయితే సూపర్ హిట్ అని చెప్పుకుంటున్న బ్రో సినిమాకు కనీసం పవన్ రెమ్యూనరేషన్ కూడా కలెక్షన్లు రాలేదు అన్నారు.

గతంలో చిరంజీవి సైతం కొన్నేళ్లు సినిమాకు దూరంగా ఉన్నారని గుర్తుచేశారు. ఓ సినిమా తీసేటప్పుడు అది పొలిటికల్ మూవీనా, లేక కేవలం వినోదాత్మక సినిమానా చెప్పి అలాగే తెరకెక్కించడం మంచిదన్నారు. తమిళంలో ఓటీటీలో సక్సెస్ అయిన సినిమాను తెలుగులో బ్రో పేరుతో భారీ బడ్జెట్ తో తెరకెక్కించారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ ఆయన మేనల్లుడు సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రలు పోషించగా, సముద్రఖని ప్రత్యేకశ్రద్ధ దర్శకత్వం వహించగా త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలు రాయగా.. విశ్వప్రసాద్ టీజీ సినిమాను నిర్మించారని చెప్పారు. టీడీపీ, జనసేనకు విశ్వప్రసాద్ ఫండ్స్ ఇస్తున్నారని సైతం రాంబాబు ఆరోపించారు.

ఒకే వేదికపై మోదీ-పవార్..

పుణె, ఆగస్టు 1 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారం' అందుకున్నారు. 'ది తిలక్ స్మారక్ మందిర్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్సీపీ అధినేత శరద్ పవార్.. ప్రధాని మోదీని ఆప్యాయంగా పలకరించారు. విపక్షాల కూటమి మూడో విడత సమావేశం త్వరలో మహారాష్ట్రలో జరగనున్న నేపథ్యంలో ఆ కూటమి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. ప్రధాని మోదీతో పవార్ వేదికను పంచుకోవడం గమనార్హం. విపక్షాలన్నీ ఏకమై బీజేపీకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సమయంలోనే ప్రధాని మోదీతో పవార్ వేదిక పంచుకోవడం మంచి పరిణామం కాదని 'ఇండియా' కూటమి సభ్యులు పేర్కొన్నారు. ఆ కార్యక్రమానికి వెళ్లొద్దని చెప్పడానికి ప్రయత్నించిన కొందరు ఎంపీలనూ పవార్ కలవకపోవడం గమనార్హం. బీజేపీ పట్ల అత్యంత కఠినంగా ఉండాల్సిన శరద్ పవార్.. ఏకంగా మోదీ పాల్గొన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్లడం, ఆయనతో సన్నిహితంగా మెలగడం విపక్షాలకు మింగుడుపడటం లేదు. దీన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) సభ్యులు.. మోదీ సందర్శించిన దగడూసేఠ్ గణేష్ ఆలయానికి కొంత దూరంలో నిరసన వ్యక్తం చేశారు.

అవార్డు స్వీకరించిన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'మీడియా స్వేచ్ఛ ప్రాధాన్యాన్ని తిలక్ అర్థం చేసుకున్నారు. స్వాతంత్ర్య పోరాట పంథానూ మార్చారు' అని పేర్కొన్నారు. విదేశీ వలసవాదులు పెట్టిన పేర్లను మారుస్తుంటే కొందరు ఇబ్బందిగా భావిస్తున్నారని విమర్శించారు. పరస్పర విశ్వాసం లేనిచోట అభివృద్ధి అసాధ్యమని వ్యాఖ్యానించారు. పుణె పర్యటనలో భాగంగా 'లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు' స్వీకరించడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. కర్ణాటక, రాజస్థాన్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. ఒకవైపు పుణె వేగంగా అభివృద్ధి చెందుతోంది. మరోవైపు.. బెంగళూరులో ప్రస్తుతం ఏం జరుగుతోందో చూస్తున్నాం. బెంగళూరుతోపాటు రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవని కర్ణాటక ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. పెద్ద పెద్ద వాగ్దానాలు ఇచ్చి ఆ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాజస్థాన్లోనూ అదే పరిస్థితి. అక్కడ అప్పులు పెరుగుతున్నాయి. అభివృద్ధి నిలిచిపోయింది. ఏ పార్టీ అయినా.. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తే దాని భారం ప్రజలపైనే పడుతుంది అని రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనను ఉద్దేశించి ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

ఇదే వేదికపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మాట్లాడుతూ.. దేశంలో తొలి సర్జికల్ స్ట్రైక్ ఛత్రపతి శివాజీ సమయంలో జరిగిందని చెప్పారు. శివాజీ మహారాజ్ ఎప్పుడూ ఎవరి భూమినీ లాక్కోలేదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో రెండు శకాలు ఉన్నాయని.

యూనివర్సిటీ పర్యావరణాన్ని దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోం

- అఖిలపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్

తిరుపతి, ఆగస్టు 1, మనం న్యూస్: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను వ్యతిరేకిస్తూ విద్యార్థి, సంఘాలు యువజన సంఘాలు పరిశోధకులు మేధావులతో అధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎడి బిల్డింగ్ నందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థి సంఘాల నాయకులు ఆర్‌కె, నాయుడు , మాధవ్, చిన్న, ఆనంద్ గౌడ్, రామ్మోహన్, కొట్టే హేమంత్, మళ్లకర్జున, శ్రీకాంత్, మహీంద్రా నాయక్,శివ శంకర్ నాయక్, మహీంద్రా నాయక్ తదితర, విద్యార్థీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను తీవ్రంగా వ్యతిరేకించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను వేయడం వల్ల యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రశాంతత దెబ్బతింటుందని పచ్చని చెట్లు నాశనం అవుతాయని యూనివర్సిటీ కలుషిత వాతావరణం అవుతుందని ప్రత్యేకమైన భవనాల ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని విశ్వవిద్యాలయం విద్యార్థుల కోసం ఇందులో విద్యార్థుల మౌలిక వసతుల కోసం రోడ్ల నిర్మాణం ఉండాలే తప్ప ప్రజా అవసరాల కోసం విశ్వవిద్యాలయాన్ని వాడడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు యూనివర్సిటీ పరిరక్షణ కోసం ఎంతటి విద్యార్థి ఉద్యమాలకైనా అందరూ సిద్ధమని వారు తెలిపారు యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వారి స్వార్థాల కోసం ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కోసం యూనివర్సిటీలో విద్యార్థుల్ని జీవితాలు నాశనం చేస్తామని విద్యార్థుల కోసం కేటాయించిన యూనివర్సిటీలో 100 అడుగులు 80 అడుగులు రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ విద్యార్థి, విద్యార్థినిలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

టీటీడీ ఎక్స్‌అఫిషియో సభ్యునిగా శ్రీకరికాలవలవన్ ప్రమాణస్వీకారం

తిరుమల, ఆగస్ట్ 1, మనం న్యూస్: రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్ మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డుఎక్స్- అఫిషియో సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందించి ,వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల కరికాలవలవన్ మీడియాతో మాట్లాడారు. తనకు ఈ అవకాశం కల్పించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో భక్తులకు ఇప్పటికే మెరుగైన వసతులు ఉన్నాయని చెప్పారు . స్వామివారి ఆశీస్సులు, బోర్డు, అధికారుల సహకారంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

చంద్రబాబు సిఎం కావాలంటూ నేతలు తిరువన్నామలై గిరి ప్రదక్షణలు

రామకుప్పం, ఆగస్టు 1, మనం న్యూస్ : రామకుప్పం మండల టి. డి. పి నేతలు మంగళవారం చంద్రబాబు సి. ఎం కావాలంటూ తిరువన్నామ్మలై దేవాలయం ప్రదక్షణలు చేశారు 2024 సంవత్సరంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మండల తెలుగుదేశం నేతలు 16 కిలోమీటర్లు తిరువణామలై దేవాలయం చుట్టూ ప్రదక్షలు చేశారు ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామి జిల్లా టి. డి. పి ఆర్గనైజర్ సెక్రెటరీ మనోహర్ సాంస్కృతిక జిల్లా అధ్యక్షుడు గిరి దాస్ యూనిట్ ఇంచార్జ్ గజేంద్ర భూత్ కన్వీనర్లు నాగరాజు మహేష్ సుబ్బన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గల్లా అరుణ్ కుమార్‌కి జన్మదిన వేడుకలు

బంగారుపాలెం, ఆగస్టు 1, మనం న్యూస్: అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి గల్లా అరుణ కుమారికి హృదయపూర్వక జన్మదిన వేడుకలు సందర్భంగా టిడిపి ఈడిగా బీసీ సాధికార సమితి చిత్తూరు బుస్సా నాగరాజా. మురళి. తెలుగుదేశం పార్టీ బంగారుపాలెం మండల ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్. కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన సందర్భం తెలిపారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,అమరరాజా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత, ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన పేదలపాలిట పెన్నిధి గల్లా అరుణ కుమారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వివాదస్పద భూమి పరిష్కారం

- రాజీ పడ్డ మరాఠీపురం, చింతలపాలెం గ్రామస్తులు

ఏర్పేడు, ఆగస్టు 1, మనం న్యూస్ : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సబ్ డివిజన్ లోని ఏర్పేడు మండలం గ్రామ రెవెన్యూ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా మరాఠీపురం గ్రామస్తులు చింతలపాలెం హరిజనవాడ గ్రామస్తులకు భూ వివాదం ఉండేది. మంగళవారం ఇరువర్గాలు జాయింట్ కలెక్టర్ వద్ద సమైక్యంగా ఒప్పంద పత్రంపై సంతకాలు చేసుకొని వివాదాలకు స్వస్తి పలికారు. దీనికి సంబంధించిన అగ్రిమెంట్ ఇరువర్గాల వివరాల ప్రకారం ఏర్పేడు మండలం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 348 / 2,348 / 3, 348 / 7, 368 / 3సి,369 / 2 ఎ, 369 / 1 ఎ,369 / 2 బి,348 / 5,368 / 3 ఎ, 401/3, 401/1, 401/4పైన పేర్కొన్న సర్వే నెంబర్ల ప్రకారం 20 ఎకరాల ఐదు సెంట్లు వ్యవసాయ భూమి చింతలపాలెం హరిజనవాడకు చెందిన గ్రామస్తులు 1)చేయమనగుంట అపర్ణాదేవి 2)గొర్రె పెంచలమ్మ 3)పులి చెంగయ్య 4)కొల్లేటి సుబ్బమ్మ 5)కొల్లేటి మంగమ్మ 6)కొల్లేటి శంకరమ్మ 7)కొల్లేటి పెంచలమ్మ 8)గొర్రె మణి 8)గొర్రె చంద్రయ్య 10)గొర్రె సంపూర్ణ 11)చెమూరు పెంచలయ్య అనువారాలకు మరాఠీపురం గ్రామానికి చెందిన మధ్యవర్తిగా డబ్బా పరశునాథ్ స్వయంగా జాయింట్ కలెక్టర్ సమక్షాన రూ 50 రూపా యల స్టాంప్ పత్రాలపై స్వయంగా వ్రాసి ఇవ్వడం జరిగింది.దీని ప్రకా రం ఆయా భూములలో చింతలపాలెం హరిజన వాడ గ్రామస్తులు సాగు చేసుకునేందుకు వీలైంది భూముల వివాదం ముగిసిపోవడంతో ఇటు చింతలపాలెం హరిజనవాడ గ్రామస్తులు మరాఠీపురం గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు.

ద్రవిడ వర్శిటీలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం, ఆగస్ట్ 1, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి వర్శిటీ బోధనా సిబ్బంది పాలాభిషేకం చేశారు. రాష్ట్ర వర్శిటీల్లోని అధ్యాపకులకు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీవో నెం.39 విడుదల చేయడంపై వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, బోధనా సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ వర్శిటీ మెయిన్ గేటు ఎదుట థ్యాంక్యూ సిఎం సార్'' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాం, పూలాభిషేకం చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూవర్శిటీల్లోని అధ్యాపకులకు మూడేళ్ళ పాటు పదవీ విరమణ వయస్సు పెంచడం చాలా సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి జిపిఎస్ను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. రిజిస్ట్రార్ డా.ఎ.కె. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వర్శిటీల్లోని అధ్యాపకులకు రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్ళకు పెంచడం, సిపిఎస్ను రద్దు చేసి జిపిఎస్ స్కీమును అమలు చేయడం లాంటి నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం లాంటివి ముఖ్యమంత్రి వై.ఎస్.జగ న్మోహన్రె డ్డికే సాధ్యపడుతుందని అన్నారు. వర్శిటీల్లోని అధ్యాపకులు కేవలం జీతంతోనే జీవనం సాగిస్తారని అలాంటి అధ్యాపకులకు జిపిఎస్ స్కీము అమలు ద్వారా రిటైర్మెంట్ తరువాత వారి బేసిక్ శాలరీ నుండి 50 శాతం అందుకుం టారని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయానికి త్వరలోనే 52 నాన్ టీచింగ్ పర్మనెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగు తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వర్శిటీ బోధనా సిబ్బంది కేక్ను కట్ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలను చల్లి థ్యాంక్యూ సిఎం సార్.. అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధనా సిబ్బంది పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ దక్కును?

- ఎవరు బరులు ఉంటారు అర్థం కాని పరిస్థితులు టిడిపి నాయకులు?
- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి అభ్యర్థిని ఎవరు దింపుతారు

చిత్తూరు, ఆగస్టు 1, మనం న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ని ఎవరికి ఇస్తారు ఎవరిని దింపుతారు అర్థంకాని పరిస్థితిలో చిత్తూరు జిల్లా ప్రజలు వాము పోతున్నారు ఇందులో భాగంగా చిత్తూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి దిక్కు లేక ఉన్నారని కొంతమంది టిడిపి నాయకులు అక్కడక్కడ గుంపులు గుంపులు కూడి తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు దింపుతారు అర్థము కాని పరిస్థితిలో కొంతమంది టిడిపి నాయకులు అనుకుంటున్నారు. ఇందులో భాగముగా చిత్తూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లేక ఇబ్బందులు ఇబ్బందుల అవుతుందేమో అని నాయకులు అనుకుంటున్నారు. అలాగే టిడిపి నాయకులు ఎవరికి ఇస్తేవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను జనసేన పార్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎదుకోవచ్చునని తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి గెలవడం ఖాయమని అంటున్నారు.. జిల్లాలోని పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డినిఎదుర్కోవాలంటే తెలుగుదేశం పార్టీ పట్టు చాలదని కొంతమంది నాయకులు కూడా అక్కడక్కడ వాంపోతున్నారు.

అలాగే జిల్లాలో ఏది ఏమైనా చిత్తూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలిపిస్తే నారా చంద్రబాబు నాయుడు కు జిల్లాలో పట్టు ఉండొచ్చని టిడిపి నాయకులు పంపుతు న్నారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జిల్లా పెద్దాయన మంత్రివర్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా మొత్తం వైఎస్ఆర్ పార్టీ గెలుపు అని అక్కడక్కడ సమావేశాలు పెడుతూ గడపగడపకు వెళ్లి కార్యక ర్తల రెచ్చగొడుతున్నారు. అలాగే జిల్లాలో కుప్పం కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓడిస్తా మని శబ్దం చేస్తున్నారు. ఏది ఏమైనా జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉండే నాయకులు లేకపోవడం బాధాకరంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో

ఎంబిబిఎస్ కోర్సులో అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం

తిరుపతి, ఆగస్టు 1, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి -శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో యం.బి.బి.ఎస్. కోర్సు నందు 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని మెడికల్ సూపర్డెంట్ రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నీట్ ఎంట్రన్స్ ద్వారా (అల్ ఇండియా కోటాలో) ర్యాంకులను సాధించిన విద్యార్థులు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు యం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం పొందారని తిరుపతికి చెందిన విద్యార్థిని కమటం లీనా సాయి జాతీయ స్థాయిలో 15063 ర్యాంకు సాధించి మొదటి అడ్మిషన్ అందుకున్నారు. అలాగే మహారాష్ట్ర రాష్ట్రమునకు చెందిన విద్యార్థిని లంకల్వాడే కేటకి క్లైలాస్ 102639 ర్యాంక్ సాధించి రెండవ అడ్మిసన్ పొందారు. టీటీడీ జేఈవో,స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదాభార్గవి అడ్మిషన్స్ ఆర్డర్ పత్రాలను విద్యార్థినిలకు అందజేశారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదా భార్గవి మాట్లాడుతూ ఆలిండియా కోటా ద్వారా శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు కేటాయించిన 26 సీట్లలో ఇద్దరు విద్యార్థినులు అడ్మిషన్స్ పొందారని అడ్మిషన్స్ పొందిన విద్యార్థినులకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.శరణ్ బి.సింగ్, డిప్యూటీ డైరెక్టర్ డి.వి దిలీప్ కుమార్,కొబాకు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

బొలెరో ఢీకొని మామ, బావమరిదికి తీవ్ర గాయాలు

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 1, మనం న్యూస్ : చిల్లర అంగడి వద్ద నిలబడి బావమరిదికి బిస్కెట్లు కొనిస్తుండగా బొలెరో వాహనం ఢీకొని మామ, బావమరిది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మంగళవారం పీటీఎం మండలంలో చోటు చేసుకుంది. బాధితుని కుటుంబ సభ్యులు పీటిఎం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని పట్టేంవాండ్లపల్లి పంచాయతీ, కర్రివాండ్లపల్లికి చెందిన ఎం. విష్ణుమోహన్(27), కందుకూరులోని వెటర్నటీ హాస్పిటల్లో పని చేస్తాడు. ఈ క్రమంలో విధులకు వెళ్లేందుకు ఇంటి నుండి బయలుదేరిన విష్ణు మోహన్‌కు ఎదురుగా తన బావమరిది హరినందన్ (2) ఎదురుగా వచ్చాడు. చిన్న బిడ్డను చూడగానే హత్తుకుని అంగడి వద్దకు వెళ్లి బిస్కెట్లు కొనిస్తుండగా, బొలెరో వాహనం వచ్చి ఢీకొని వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

4న మాజీ ముఖ్యమంత్రి ర్యాలీ సభను విజయవంతం చేయండి

- టిడిపి అధ్యక్షులు

బంగారుపాలెం, ఆగస్టు 1, మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 4వ తేదీన చిత్తూరు జిల్లా రాక సందర్భంగా నుండి భారీగా తరలి వెళ్లాలని మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ఎం. పి.జయప్రకాష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నల్లగాంపల్లి నుండి చిత్తూరు ఓవర్ బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ బాణ సంచులు పిలుస్తూ వాహనాలతో వెళ్లాలని తెలియజేసే పార్టీ కార్యకర్తలకు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీల్లో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు. ఎంపీటీసీలు చంద్రబాబు నాయుడు అభిమానులు ప్రతి ఒక్కరు తల్లి రావాలని చెప్పారు. గ్రామాల్లో మహిళలతో సహా తల్లి రావాలని పిలుపునిచ్చారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేసే విధముగా చూడడమే తెలియజేసే పార్టీ కార్యకర్త ఉదేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్. రాధాకృష్ణ. కవి. చంద్రశేఖర్. జెసిపి శివ. మాజీ సింగల్ అధ్యక్షులు హేమ చంద్ర నాయుడు. నాగరాజు నాయుడు. తగ్గువారిపల్లి వైఎస్ సర్పంచి లోకనాథ్. జంబవారిపల్లి మాజీ సర్పంచి కమల్ రెడ్డి. మాజీ కో ఆప్షన్ నెంబర్ నాసిర్. టిడిపి ప్రచార కార్యదర్శి జాకీర్.

విజయవాడ న్యాయవాది హత్యపై మదనపల్లిలో నిరసన

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 1, మనం న్యూస్ : విజయవాడలో న్యాయవాది ఆదిశేషు విఠల్ బాబు హత్యకు నిరసనగా మదనపల్లి న్యాయవాదులు, బార్ అసోసియేషన్ మరియు ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ సభ్యులు సంయుక్తంగా మంగళవారం నిరసన చేపట్టారు. మొదట విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష మరియు కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, మనోహర్ లు, జాయింట్ సెక్రెటరీ సోమశేఖర్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు గోపాలకృష్ణ, ఆనంద్ రెడ్డి, రాంగోపాల్ రావు, శేఖర్ నాయుడు, వెంకటరమణ రెడ్డి, గోపాల్ రెడ్డి, పీవీ ప్రసాద్, మోహన్ కుమార్, సంపత్, కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, యశ్వంత్, శివ, బయ్యారెడ్డి, బాలకృష్ణ, దినేష్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వంశీ, వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాది హత్యకు కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు వెంటనే నేరస్తులను అరెస్టు చేసి శిక్షించాలన్నారు. న్యాయవాదుల రక్షణకు చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడి జ్యూడిషల్ వ్యవస్థపై దాడిగా అభివర్ణంచారు, కక్షి దారులకు న్యాయం చేయాలని ఉద్దేశం తోనే లాయర్లు పని చేస్తారు కానీ వ్యక్తిగతం కాదనీ తెలిపారు.

కర్ణాటక ఉపముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే దంపతులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 1, మనం న్యూస్ : కర్ణాటక డిప్యూటీ చీఫ్ మినిస్టర్ డీకే శివకుమార్‌ని వారి నివాసంలోశ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు.డీకే శివకుమార్ దంపతులతో కలసినట్టు తెలిపారు.

ఘనంగా మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు

తిరుపతి,ఆగస్టు 1, మనం న్యూస్: తిరుపతి కరకంబాడీ లోని తన స్వగృహంలో మాజీ మంత్రి వర్యులు గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో ముఖ్యంగా గల్లా అరుణ కుమారిని దుశ్శాల వలతో మరియు గజమాలతో సత్కరించారు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల లోని వివిధ గుడుల నుంచి వచ్చిన వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్య క్రమంలో అభిమానులు కూడ ఉత్సాహం గా పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు, ఇందులో కుటుంబ సభ్యులు, గల్లా అభిమానులు, బడి సుధాయాదవ్, రాజ గోపాల్ ,పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, పూతలపట్టు తెలుగుదేశం ఇంచార్జ్ మురళి, గంగాధర్ నెల్లూరు చిట్టిబాబు, చిత్తూరు టీడీపీ నాయ కులు వసంత కుమార్, ఉకా విజయ్ కుమార్, నరసింహ యాదవ్, చిత్తూరు జిల్లా, తిరుపతి జిల్లా, గుంటూరు జిల్లా, మరి యు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన తెలుగు దేశం నాయ కులు, గల్లా అభిమాను లు వివిధ పార్టీల కార్య కర్తలు సమీప గ్రామం ప్రజలు సుమారు 5000 మంది పాల్గొన్నారు.

నేటి నుండి 7 వరకు ఏపిపిఎస్సీ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

● డిఆర్ఓ

తిరుపతిటౌన్, ఆగష్టు 1, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్ మెంటల్ పరీక్షలు ఈనెల తేదీ 2 నుండి 7 వరకు జరగనున్నట్లు , పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా రెవె న్యూ అధికారి కోదండ రామిరెడ్డి ఆదేశించారు.మంగళవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో పరీక్షల నిర్వహణపై డి ఆర్ ఓ సమీక్ష నిర్వహించారు. డి ఆర్ ఓ వివరిస్తూ డిపార్ట్మెంటల్ పరీక్షలు ఆబ్జెక్టివ్ టైప్ రోజూ రెండు సెసన్లు ఉదయం 10 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 03 నుండి 05 గంటల వరకు, కన్వెన్షనల్ టైప్ ఉద యం 10 నుండి 01 గంటల వరకు మధ్యాహ్నం 03 నుండి 06 గంటల వరకు నిర్వహణ ఉంటుందని తెలిపారు. తేది. ఈనెల 2 నుండి 4 వరకు శ్రీ రామా ఇంజనీరింగ్ కళాశాల కరకంబాడి రోడ్డు, ఇయాన్ డిజిటల్ రామి రెడ్డిపల్లి, ఈనెల 3 న సిద్ధార్థ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ , పుత్తూరు, ఆది శంకర ఇంజనీరింగ్ అండ్ జటెక్నాలజీ గూడూరు , ఈనెల 2 నుండి 7 వరకు శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కార్వేటి నగరం రోడ్డు. పుత్తూరులలో నిర్వహించ నున్నట్లు విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సూచించారు. పరీక్ష సమయాలలో బందోబస్తు , బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని త్రాగు నీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో విధులు కేటాయించిన తహసీల్దారులు, విద్యుత్ శాఖ ఏఈ గణపతి ,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై చంద్రశేఖర్, ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ కంట్రోలర్ డి. ఆర్. నాయుడు, డాక్టర్ ఉదయశ్రీ , డి టి చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

వినాయక స్వామి వారి తరపున ఆడేకృత్తిక పట్టు వస్త్రాలు

కాణిపాకం, ఆగస్టు 1, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి గారిని మరియు దేవస్థానం ఈ.వో వెంకటేశుని, పాకాల ఊట్ల వారి పల్లి శ్రీ సుబ్రమణ్య స్వామి వారి దేవస్థానం ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి , కాణిపాకం దేవస్థానం చైర్మన్ మరియు ఈవోని కలిసి ఊట్ల వారి పల్లి స్వామివారి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పించడానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సుబ్రహ్మణ్య దేవస్థానం సిబ్బంది ప్రకాష్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్టుపై మీడియా ప్రతినిధుల నిజనిర్ధారణ కమిటీకి టీటీడీ అనుమతి

తిరుమల, ఆగస్ట్ 1, మనం న్యూస్: శ్రీవాణి ట్రస్టుపై కొంతమంది వ్యక్తులు పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ విషయంలో వాస్తవాలను తెలుసుకోవడానికి ఏర్పాటైన తిరుపతి ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలోని నిజనిర్ధారణ కమిటీకి టీటీడీ అనుమతించింది.శ్రీవాణి ట్రస్టు ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని అనేక పురాతన ఆలయాల జీర్ణోద్ధరణతోపాటు ఎస్సి, ఎస్టి, బిసి, మత్స్యకార గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి టీటీడీ నిధులు అందిస్తోంది. దీంతోపాటు ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ఆర్థికసాయం కూడా చేస్తోంది. టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి శ్రీవాణి ట్రస్టుపై ఇటీవల శ్వేతపత్రం విడుదల చేశారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు శ్రీవాణి ట్రస్టు నిర్వహణపై ఆరోపణలు చేస్తుండడంతో ఈ విషయంలో వాస్తవాలు వెలుగులోకి తీసుకురావడానికి తిరుపతి ప్రెస్క్లబ్ నిజనిర్ధారణ కమిటీగా ఏర్పాటై ముందుకు వచ్చింది. వాస్తవాలు తెలుసుకోవడానికి సదరు కమిటీకి టీటీడీ అనుమతించింది.

బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

సోమల, ఆగస్టు 1, మనం న్యూస్ : చిత్తూరు జిల్లాలో మూడో పుణ్యక్షేత్రముగా వెలిగొందుతున్న శ్రీ బోయకొండ గంగమ్మ కు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పంచామృతాభిషేక నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేసి, మహా మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శనం వసతి కల్పించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యం పెట్టి, వడిబాల బియ్యం సమ ర్పించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు

వినాయక స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

కాణిపాకం, ఆగస్టు 1, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న పూతలపట్టు శాసనసభ్యులుఎం.ఎస్ బాబు, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , ఈ.వో వెంకటేశు, దర్శనం అనంతరం నూతనంగా నిర్మిస్తున్న స్వామి వారి అద్దాల మండపం పనులను పరిశీలించడం జరిగింది, పనులపై నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ రంగస్వామి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన కలప రవి జన్మదిన వేడుకలు

పీలేరు, ఆగస్టు 1, మనం న్యూస్ : పీలేరు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కలప రవి జన్మదిన వేడుకలను మంగళవారం జనసేన కార్యాలయం పీలేరులో జనసైనికుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు అనంతరం పేదవారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతం అవుతుందని రాబోయే సార్వత్రిక 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారం కచ్చితంగా చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి జన సైనికులు ఐకమత్యంగా సమన్వయంతో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. పార్టీ అధ్యక్షుడు ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై ధైర్యంగా తన గలాన్ని విప్పుతున్నారని పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెడతామని రవి అన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ యాప్‌లపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల అధికారి జార్జ్

శాంతిపురం, ఆగస్టు 1, మనం న్యూస్: శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖ అమలుచేస్తున్న పథకాలు, యాప్‌లపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గణాంకాల అధికారి జార్జ్ అన్నారు. శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ వంశీ క్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా వేత్త (హెల్త్ ఎడ్యుకేటర్) గుణశేఖర్ మిషన్ ఇంద్ర ధనస్సు, తల్లి పాలు వారోత్సవాలు, జాతీయ నులి పురుగుల దినోత్సవం, ఇ-ఆశా యాప్, యు- విన్ యాప్,కుటుంబ నియంత్రణ పద్ధతులు (తాత్కాలిక పద్ధతులు) ముఖ్యంగా ఐయుసిడి, ఆంత్రా,పిపి ఐయుసిడి, ఛాయా, పద్ధతుల గురించి విపులంగా వివరించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విద్యా వేత్త (హెల్త్ ఎడ్యుకేటర్) గుణశేఖర్, డిపిఎంఓ కృష్ణ, సిహెచ్ఓ లతీఫ్ ఖాన్, సూపర్ వైజర్ లు కోదండ పాణి, శశికళ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారికి సత్యనారాయణ స్వామి వ్రతం

కాణిపాకం, ఆగస్టు 1, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమున శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి వారి ఆలయం నందు పౌర్ణమి సందర్భంగా వైభవంగా స్వామివారికి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది.

పాలనలో విఫలం చెందిన వైఎస్ఆర్సిపి సర్కార్

వి కోట, ఆగస్ట్ 1, మనం న్యూస్ : రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా జరుగుతోందని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని సంక్షేమ కార్యక్రమాలను నిర్వీర్యం చేసి స్వలాభం కోసం అధికార పార్టీ నాయకులు పనిచేస్తున్నారని మంగళవారం వి కోట ఆర్ అండ్ బి అతిథి భవనంలో జరిగిన దేశంలో పాత్రికేయుల సమావేశంలో మాజీ రాష్ట్ర మంత్రి అమర్నాథ్ రెడ్డి నిప్పులు చెరిగారు రాష్ట్రంలో అభివృద్ధి జీరో అని నిధులను సంక్షేమం కోసం కేటాయించిన నిధులను దారి మళ్లించి దేనికి ఖర్చు పెట్టినారు తెలియని మిస్టీరియగా మిగిలిపోయిందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రిప్ ఇరిగేషన్ బీసీల కోసం ఆదరణ ఎస్సీ కార్పొరేషన్ నిధులు వివిధ సంక్షేమ పథకాలను రద్దుచేసి నిధులను దారి మళ్లించి తమ స్వలాభం కోసం వాడుకుంటున్నారని దుయ్యబట్టా రు. రాష్ట్రంలో నకిలీ మద్యం షాపులు తెరిచి తమ సొంత బ్రాండ్లను ప్రవేశ పెట్టి ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుతున్నారని తెలిపారు. అధికారం చేపట్టినప్పటినించి ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ నిధులు దారి మళ్లించి కమిషన్ల కోసం వాటాలు పంచుకుంటు న్నారని తెలిపారు. రైతులకు ఇవ్వవలసిన పంట పరిహార నిధులను ఇవ్వటం లేదని తెలిపారు. సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టి న ఐకాన్ అని తెలిపారు. అభివృద్ధిని సంక్షేమాన్ని సమానంగా వేసుకుం టూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని తెలిపారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్ది దింపే రోజులు దగ్గర పడుతున్నాయని తెలిపారు తాను ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఆశీర్వాదం ఇస్తున్నారని తెలిపారు. పలమనేరు నియోజకవర్గంలో ఏనుగులు దాడి చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుంటే ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని నిప్పులు చెరిగారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం తమ పార్టీని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కార్యదర్శి రాంబాబు,మహిళా విభాగం శివకుమారి, పలమనేరు బాలాజీ, బైరేడ్లపల్లి కిషోర్ గౌడ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

● తహశీల్దార్ శిరీష

చంద్రగిరి, ఆగస్టు 1, మనం న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి తహశీల్దార్ శిరీష సివిల్ రైట్స్ కార్యక్రమంలో మాట్లాడారు. మంగళవారం మండల పరిధిలోని పాత శానంబట్ల గ్రామం హరిజనవాడలో సివిల్ రైట్స్ కార్యక్రమంలో మానవ హక్కుల పై ఎస్సీ, ఎస్టీ మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని సద్వియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. హరిజనవాడ మహిళలకు దిశ యాప్ పై అవగాహన కల్పించి, మీ స్మార్ట్ మొబైల్‌లో దిశా యాప్ ఉంటే మహిళలకు బాలికలకు పోలీసులు పక్కన ఉన్నట్లు అని గ్రామ సర్పంచ్ యశోద అన్నారు. ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. హరిజనవాడ స్మశానానికి దారి సమస్యను తహశీల్దార్ కు గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ రైట్స్ బాబు రెడ్డి, ఎంపీటీసీ భారతి, ఆర్ ఐ సులోచన వీఆర్ఓ మునస్వామి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లి పాలు సురక్షితం

వరదయపాలెం, ఆగస్టు 1, మనం న్యూస్ : శ్రీసిటి మోండలేజ్ బాల్ రక్షా భారత్ (సేవ్ ది చిల్డ్రన్) వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమాన్ని వైద్యాధికారులు ఉదయ్ కుమార్, ద్వైత ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు నెల 1వ తారీఖు నుంచి 7 వ తారీఖు వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు.ఆరోగ్య కార్యకర్తలు ఈ కార్యక్రమం గురించి గర్భవతులు, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులుకు అవగాహన కల్పించాలి అని కోరారు. పుట్టిన ప్రతి బిడ్డ కూడా కేవలం తల్లి పాలు మాత్రమే తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, అందువల్ల తల్లి మరియు బిడ్డ కు కలిగే లాభలను క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం మోండలేజ్ మరియు బాల్ రక్షా భారత్ (సేవ్ ది చిల్డ్రన్) హెచ్.యెస్. యెస్ ప్రాజెక్ట్ సూపెర్వైసర్ కిరణ్ కుమారి మాట్లాడుతూ ప్రసవం అయిన గంట లోపు వచ్చే తల్లి పాలలో చాలా విలువైన పోషకాలు ఉంటాయని కనుక ఆ పాలు బిడ్డ కు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతుల వుతారని, ఈ విధమైన అవగాహన ఆరోగ్య కార్యకర్తలు ప్రజల్లో అందులోనూ ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు వారి కుటుంబ సభ్యులకు కల్పించాలని కోరారు. అనంతరం ఆరోగ్య కేంద్రం అందరితో కలిసి చుక్కపక్కల ప్రాంతాలలో తల్లి పాల ప్రముఖ్యత కు సంబంధించిన నిననాదాలతో ర్యాలీ నిర్వహించారు.. కార్యక్రమంలో వరదయ్య పాలెం ఆరోగ్య కేంద్రం సి.హెచ్.ఓ మధుసూదన్, పి.హెచ్.యెన్ తులసమ్మ, సూపెర్వైసర్ జయలక్ష్మి, యెమ్. ఎల్.హెచ్.పి లు, ఏ. యెమ్.యెమ్ లు, ఆశ కార్యకర్తలు, మోండలేజ్ మరియు బాల్ రక్షా భారత్ ప్రాజెక్ట్ సూపెర్వైసర్ కిరణ్ కుమారి, డి.ఇ.ఓ తులసి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ప్రాజెక్ట్‌లపై మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు

- సొంత నియోజకవర్గం కుప్పంకే నీళ్ళివ్వలేకపోయాడు
- 14 ఏళ్ళు సీఎంగా ఉండి చిత్తూరు జిల్లాకు ప్రాజెక్ట్‌లు తేలేకపోయాడు
- కుప్పం నియోజకవర్గంకు మేలు చేసే పాలెం రిజర్వాయర్‌పై స్టే తేవడానికి చంద్రబాబు సూత్రదారి
- ఆనాడు వైయస్ఆర్... నేడు వైయస్ జగన్ వల్లే రాయలసీమకు నీళ్ళు
- రాష్ట్ర అటవీ, ఇంధన, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి, ఆగస్టు 01, మనం న్యూస్: రాయలసీమ ప్రాంతానికి తాను ఏం చేశాడు... ఆనాడు వైయస్ఆర్ హయాం, నేడు వైయస్ జగన్ ఏం చేశారో చర్చించేందుకు సిద్ధమా? అని చంద్రబాబుకు రాష్ట్ర అటవీ, ఇంధన, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో ఈ మేరకు ప్రజల సమక్షంలో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. రాయలసీమ ప్రాజెక్ట్‌ల కోసం చంద్రబాబు తలపెట్టిన యాత్ర కేవలం సీఎం వైయస్ జగన్ రాయలసీమకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చేసే 'ఏడుపు యాత్ర' అని విమర్శించారు. తిరుపతిలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... చంద్రబాబు నాయుడు రాయలసీమకు ఏం చేశారని ఒకసారి చూస్తే.... ఆయనకు రాయలసీమ మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. ప్రత్యేకంగా చిత్తూరు జిల్లాలోనే చాలా వెనుకబడిన ప్రాంతం అయిన పుంగనూరు, పీలేరు, మదనపల్లి, కుప్పం, పలమనేరు, తంబళ్ళపల్లి ప్రాంతాలను పోల్చుకుంటే దారుణమైన పరిస్థితి ఉంది. 14 నుంచి 15వందల అడుగుల లోతులో బోర్లు వేసినా అవి ఫెయిల్ అవుతున్నాయి. రైతులు అప్పుల పాలై బెంగుళూరు వంటి ప్రాంతాలకు వలసలు పోయే పరిస్థితిని చూశాం. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆవులపల్లి, నేతిగుంటపల్లి, ముదివేడు రిజర్వాయర్ లతో ఈ ప్రాంతానికి నీటిని అందించాలని, కాలువల ద్వారా అన్ని నియోజకవర్గాల్లోనూ చెరువులను నింపుకోవాలని ఒక మంచి ఉద్దేశంతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు వాటి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతపురం వాసులకు ఇబ్బంది లేకుండా వైయస్ జగన్ తన సొంత నియోజకవర్గంలోని గండికోట రిజర్వాయర్ ద్వారా నికర జలాలను చిత్తూరు జిల్లాలోని ఈ ప్రాంతానికి నీటిని ఇచ్చేందుకు ఆలోచన చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్జీటికి ఫిర్యాదుల పంపి, సుప్రీంకోర్టు కు వెళ్ళి ఈ ప్రాజెక్ట్ ల మీద చంద్రబాబు స్టే తీసుకువచ్చారు. రాయలసీమ సంగతి దేవుడు ఎరుగు... కనీసం సొంత జిల్లాలో కూడా ఇలాంటి అడ్డంకులు సృష్టిస్తున్న చంద్రబాబుకు ఏం నైతిక విలువ ఉందని ఈ రాయలసీమ ప్రాజెక్ట్ ల గురించి యాత్ర చేయడానికి అని అడుగుతున్నాను. కుప్పం నియోజకవర్గంకు హంద్రీనావా నీరు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చాడు. ప్రజలంతా నమ్మారు, చాలాసార్లు ఓట్లు వేశారు. దాదాపు 14 సంవత్సరాలు సీఎంగా, ఏడుసార్లు శాసనసభ్యుడుగా ఉన్నావు, అంటే దాదాపు 35 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఉండి కూడా కనీసం పలమనేరు దాకా వచ్చిన నీటిని కుప్పం కు తీసుకు వెళ్ళలేకపోవడం నీ అసమర్థత కాదా చంద్రబాబూ?. పద్నాలుగు ఏళ్ళు సీఎంగా ఉండి కాలయాపన చేశాడు. ఇటీవల కుప్పంలో మాట్లాడుతూ నాకు ఆరు నెలలు సమయం ఇస్తే చాలు హంద్రీనీవా పూర్తి చేస్తాను అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. కుప్పం పరిస్థితిని సీఎం వైయస్ జగన్ దృష్టికి తీసుకువెడితే, ఆయన కుప్పం సమావేశంలో హంద్రినీవా పూర్తి చేస్తాను, అన్ని చెరువులు నింపడంతో పాటు సాగు, తాగు నీరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పనులు వెంటనే ప్రారంభమయ్యాయి, మరో రెండు నెలల్లో సీఎం స్వయంగా వచ్చి పనులు ప్రారంభించే పరిస్థితి ఉంది. ఈ రోజు కుప్పంకు నీళ్ళు వస్తున్నాయంటే సీఎం శ్రీ వైయస్ జగన్ వల్లే వస్తున్నాయి. వైయస్ జగన్ చెప్పిన మాట ప్రకారం పనులు పరుగులు తీస్తున్నాయి. చంద్రబాబు సొంత జిల్లాకు, చివరికి సొంత నియోజకవర్గంకు కూడా అన్యాయం చేశాడు. ఈరోజు రాత్రికి రాత్రి ఆయనకు రాయలసీమ గుర్తుకువచ్చిందా? ఆరోజుల్లో దివంగత వైయస్ఆర్ 95 శాతం హంద్రీనీవా పూర్తి చేశారు. మిగిలిన అయిదు శాతం పూర్తి చేసేందుకు చంద్రబాబుకు చేతు లు రాలేదు. అటువంటి ఆయన ఈరోజు రాయలసీమ ప్రాజెక్ట్‌ల గురిం చి మాట్లాడుతున్నారు.చంద్రబాబు కుప్పంకు రెండు వందల కోట్లతో టెండర్లు పిలిచారు. దానిని రూ. 440 కోట్లకు ఏ విధంగా పెంచారు? టిడిపి రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్‌కు ఆ పనులు ఇచ్చారు. ఇప్పుడు ఆయన బిజెపిలో ఉన్నారు. శ్రీశైలంకు వరద నీరు వస్తుంటే, వరదలు తగ్గిన తరువాత సీఎం వైయస్ జగన్ ఆలోచన చేసి 60 రోజుల్లో 40 టీఎంసిలు హంద్రీనీవాకు తరలించేందుకు కాలువలను వెడల్పు చేసి, నీటి ని అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు పనులు వేగంగా జరుగుతున్నాయి.టీడీపీ హయాంలో హంద్రీ నీవా ద్వారా 5 సంవత్సరాలలో తరలించింది 133.11 టిఎంసిలు మాత్రమే. సీఎం శ్రీ వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక నాలుగు ఏళ్లలోనే 154.46 టిఎంసిల నీటిని తరలించి రాయలసీమను సస్యశామలం చేసారు. అంటే సగటున చంద్రబాబు నాయుడు ఏడాదికి 26.62 టిఎంసిల నీటిని అందిస్తే, సీఎం శ్రీ వైఎస్ జగన్ సగటున 38.62 టిఎంసిల నీటిని అందించారు.రాయలసీమ, నెల్లూరు ప్రాంతానికి 59 టిఎంసిల నీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టారు. 1985 నుండి 2004 వరకు ఈ ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేసింది 1788.75 కోట్ల రూపాయలు. ఆ సమయంలో 9 సంవత్సరాలు పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి. అదే రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక 2004 నుండి 2014 వరకు ఇందుకోసం మొత్తం 2233.70 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇదే ప్రాజెక్టులో అంతర్భాగమైన బ్రహ్మంసాగర్ మట్టికట్టకు 2014 నుండి 2019 మధ్య 668.11 కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు లీకేజీలకు అడ్డుకట్ట వేయలేదు, ప్రధాన కాలువకు లైనింగ్ కూడా చేయలేదు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచాక 500 కోట్ల రూపాయలతో ఆ పనులు పూర్తి చేసి ప్రతి సంవత్సరం సకాలంలో వెలిగోడు రిజర్వాయర్‌ను సకాలంలో నింపుతున్నారు. మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గాలకు నీరు ఇచ్చి సస్యశ్యామలంగా మారుస్తున్నారు.గాలేరు నగరి ప్రాజెక్టు కు 1995 నుండి 2004 వారకు చంద్రబాబు ఖర్చు చేసింది అక్షరాల 17.52 కోట్లు మాత్రమే, అవి కూడా ఆఫీస్ నిర్వహణ కోసం ఖర్చు అయ్యింది. అనంతరం శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గాలేరు నగరి కోసం 4283.08 కోట్ల రూపాయలు వెచ్చించారు. గండికోట రిజర్వాయర్ సామర్థ్యం 26. 85 టిఎంసీలు, అయితే 2014 - 19 మధ్య నిర్వాసితులకు పునరా వాసం కల్పించక పోవడంతో కేవలం ఐదారు టిఎంసీలు కూడా నిల్వ చేయలేని దుస్థితి ఉన్నింది. మా ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక వెయ్యి కోట్ల రూపాయలతో నిర్వాసితులకు పునరావాసం కల్పించి 20 20 నుండి ప్రతి ఏటా ఫుల్ కీపాసిటి అంటే 26.85 టిఎంసిల నీరు నిల్వ చేస్తున్నారు.13) చిత్రవతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిస్థితి కూడా ఇంతే 10 టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, చంద్రబాబు పునరా వారం కల్పించకపోవడంతో కేవలం ఐదారు టీఎంసీలు మాత్రమే నిల్వ చేసే పరిస్థితి ఉండేది, అయితే శ్రీ వైఎస్ జగన్ అధికారం వచ్చాక 600 కోట్ల రూపాయలతో పునరావాసం ఏర్పాటు చేసి గరిష్ట స్థాయిలో నీటి నిల్వ చేస్తున్నారు. 2015లో శ్రీశైలం నుండి 800 అడుగుల కంటే దిగువ నుండి అక్రమంగా నీటిని తరలించడానికి తెలంగాణ సర్కార్ పాలమూరు -

రంగారెడ్డి, డిండి పథకాలను చేపడితే, నాటి సీఎం చంద్రబాబు ఎందుకు అడ్డుకోలేక పోయారు ? ఓటుకు నోటు కేసులో తెలంగాణకు అడ్డంగా దొరికిన బాబు, ఆ కేసు నుండి తప్పించుకోవడానికి కృష్ణ జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షణకునడుం బిగించింది సీఎం వైఎస్ జగన్. దీనిపై తెలంగాణ సర్కార్ ఎన్జీటీని ఆశ్రయించింది. విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో గాలేరు నగరి, హంద్రీ నీవా, తెలుగు గంగతో పాటు వెలిగొండ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇ చ్చింది, కానీ కేంద్ర జలశక్తిశాఖ, కృష్ణా బోర్డు ఆ ప్రాజెక్టులను అనుమ తించలేదు. వాటి అనుమతి తెచ్చుకోక పోతే నీటి వినియోగానికి అనుమతించం అని 2014 నుండి తెగేసి చెబుతున్నా చంద్రబాబు నోరు ఎందుకు మెదపలేదు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక కేంద్రంతో చర్చించి, ఒప్పించి ప్రాజెక్టులకు అనుమతి ఉందని ఉత్తర్వులు ఇప్పించారు. ఈ విషయాలు అన్ని కూడా చంద్రబాబు నాయుడుకి తెలుసు. అయన రాయలసీమకు చేసిన అన్యాయం మారే ప్రాంత నాయకులు కూడా చేయలేదు. సొంత నియోజకవర్గంలోని ప్రాజెక్ట్ రానివ్వని నువ్వు రాయలసీమ ప్రాజెక్ట్‌ల గురించి చేసే యాత్ర ఏ విధంగా ఉంటుంది. దీనిపై చర్చకు రావాలి. ఆ చర్చలో ప్రజలు కూడా పాలు పంచుకుంటారు. ఆ తరువాత రాయలసీమ యాత్ర చేస్తే బాగుంటుందని కోరుతున్నాం. రాయలసీమపై కొంచెమైనా చిత్తశుద్ధి, లేకుండా తాను పుట్టినప్రాంతం అయినా కూడా ఏ మాత్రం ప్రేమ లేకుండా చంద్రబాబు నిర్ల క్ష్యంగా వ్యవహరించారు. చివరికి కుప్పం ప్రజల కోసం పాలార్ ప్రాజెక్ట్ కు స్వర్గీయ వైయస్ఆర్ టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలని భావిస్తే తమిళనాడు ప్రభుత్వం ద్వారా దానికి అడ్డంకులు కల్పించడంలో చంద్రబాబు ప్రధాన సూత్రధారిగా నిలిచాడు. ఆనాడు కేంద్రంలో భాగ స్వామిగా, తన ఎంపీలు కేంద్ర మంత్రులుగా ఉండి కూడా రాయలసీమ ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేశారు. సాగునీటి ప్రాజెక్ట్‌లపై ఉదాసీనంగా వ్యవ హరించారు. గతంలో వైయస్ రాజశేఖరరెడ్డి గారు, నేడు వైయస్ జగన్ హయాంలోనే ఆ ప్రాజెక్ట్‌లకు మోక్షం లభిస్తోంది. ఆనాడు వైయస్ఆర్ హయాంలో వచ్చిన ఫలితాలను, ఈ రోజు జగన్ పాలనలో సీమ ప్రజలు పొందుతున్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా చంద్రబాబు తెలియ నట్లు నటిస్తున్నాడు. చంద్రబాబు కళ్ళుండి చూడలేక, చెవులుండి విన లేని స్థితిలో ఉన్నాడు. ఆయనకు అవసరమైనవి తప్ప ప్రజలకు ఏవి అవసరమో చంద్రబాబుకు పట్టదు. అనంతరం ఆయన మీడియా ప్రశ్న లకు బదులిస్తూ రాయలసీమ ప్రాజెక్ట్‌లపై చంద్రబాబుతో ఎక్కడైనా చర్చకు సిద్ధమే. చర్చ పుంగనూరు కంటే కుప్పంలో అయితే బాగుం టుంది. ఆయన సొంత నియోజకవర్గంలోని ప్రజలకు కూడా బాగా అర్థమవుతుంది. పుంగనూరులో అయితే చంద్రబాబును ప్రజలు వ్యతిరే కిస్తే, అదికూడా మేమే చేయించామని చెప్పు కుంటాడు. అందుకే ఆయన సొంత నియోజ కవర్గం కుప్పంలో చర్చకు వస్తే బాగుంటుదని కోరుతున్నాం. మేం ప్రజాస్వామికవాదులం. ఎవరిని అడ్డుకోం. చంద్ర బాబు యాత్రను అడ్డుకు నేందుకు మేం దిగజారాల్సిన అవసరం లేదు.

పీర్ల పండుగలో దళితునిపై హత్యయత్నం దారుణం

- నిందితున్ని శిక్షించాలి
- ఎస్సీ ఎస్టీ జే ఏ సీ సాకే హరి

రాప్తాడు ఆగస్టు 01, మనం న్యూస్: పీర్ల పండుగలో దళితునిపై హత్య యత్నం చేసిన నిందితున్ని శిక్షించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జే ఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.రాప్తాడు మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలో దళిత కుమార్ పై కురుబ ఎర్రిస్వామి వేటకొడవలితో దాడి చేసి చంపాలని ప్రయత్నం చేశాడని నిందితునిపై కటిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకులతో కలసి జేఏసీ అధ్వర్యంలో ఎస్ఐ పివై ఆంజనేయులును కోరారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ ఆకారణంగా కుమార్‌ను చంపాలని ప్రయత్నం చేశాడని స్థానికులు అడ్డు రావడంతో ప్రాణాలతో బయటపడ్డాడని లేకుంటే ఘోరం జరిగేదన్నారు.దాడి చేసిన వ్యక్తి గ్రామంలో పోకిరిగా భయకంపితులను చేసేవాడన్నారు.కుమార్ కు ఏమైన జరిగితే కుటుంబానికి దిక్కేవరన్నారు.ఎర్రిస్వామిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, హత్యయత్నం కేసులు నమోదు చేయలన్నారు.అలాగే కుమార్ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఇందుకు ఎస్ఐ స్పందించి చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని భాదితులు కొరిన్నట్లుగానే పలు సెక్షన్లక్రింద కేసు నమోదు చేశామని ఎస్ఐఆర్ అందజేశారు.గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి.నడిపి కుళ్ళాయప్ప. వీరేశ్.కుమార్. డీలర్ లక్ష్మన్న. రేకల కుంట రామాంజనే యులు. రామ కష్ణ. గోపాల్. అంజి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక కోటా సాగునీరు అందించకపోతే తీవ్ర పోరాటం చేపడతాం

- తుంగభద్ర రైతు సంఘం హెచ్చరిక

బళ్ళారి, ఆగస్టు 01, మనం ప్రతినిధి: తుంగభద్ర జలాశయంలోని కర్ణాటక కోటకు అందాల్సిన సాగునీరు వెంటనే విడుదల చేయకపోతే, తుంగభద్ర రైతు సంఘం నేతత్వంలో తీవ్ర పోరాటం చేస్తామని, సంఘం అధ్యక్షుడు ధరూర్ పురుషోత్తం గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం బోర్డు అధికారి బసవరాజ్ తో చర్చలు జరిపారు. జులై 28వ తేదీ నుండి ఆంధ్ర ప్రాంతాలకు సాగునీరు రెండు కాలువలకు వదిలారని, కర్ణాటక ప్రాంత మగని భూములకు వెళ్లే హెచ్.ఎల్.సి ఎల్ఎల్సి కాల్వలు డీపీలకు ఇంతవరకు ఎందుకు వదల లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ సాగునీరు విడుదల చేయడంపై పైస్థాయి అధికారుల నుండి తమకు ఆదేశాలు రాలేదని తలపుడంతో కొద్దిసేపు రైతులకు అధికారులకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పురుషోత్తం గౌడ మాట్లాడుతూ, ఈనెల 2వ తేదీ బుధవారం సాయంత్రానికి డీపీలకు సాగునీరు వదలకపోతే తీవ్ర పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో టీబీ బోర్డు అధికారులు, రైతు సంఘం నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హౌసింగ్ డిఈగా దేవరకొండ రామ్మూర్తి బాధ్యతలు స్వీకరణ

రాప్తాడు ఆగస్టు 01, మనం న్యూస్ : అనంతపురం హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయ డిఈగా దేవరకొండ రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించారు డిఈ దేవరకొండ రామ్మూర్తి గత రెండేళ్లగా రాప్తాడు మండల హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహించారు రాప్తాడు మండలంలో 16 గ్రామ పంచాయతీల్లో మంజూరైన జగనన్న గహ నిర్మాణాలు వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి తన వంతు కషి చేశారు గహనిర్మాణ జిల్లా అధికారులు దేవరకొండ రామ్మూర్తిని డిఈగా నియమించారు డిఈ దేవరకొండ రామ్మూర్తి మాట్లాడుతూ అనంతపురం ఆత్మకూరు రాప్తాడు మండలాలకు డిఈ గాపని చేస్తూ ప్రభు త్వం మంజూరు చేసిన గహ నిర్మాణం పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయించి పేదలకు సొంతింటి కలనెరవేస్తామని తెలిపారు రాప్తాడులో కార్యాలయంలో పలువురు సిబ్బందిసన్మానించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో సత్తా చాటిన బుక్కరాయసముద్రం విద్యార్థిని

బుక్కరాయసముద్రం, ఆగస్టు 1, మనం న్యూస్: 21-07- 20 23 నుండి 23-07-2023వరకు ఈస్ట్ గోదావరిజిల్లా రామచంద్రా పురం నందు జరిగిన 8వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో అనంతపురం జిల్లా బాలికల జట్టు తతీయ స్థానం సాధించింది. ఈ జిల్లా జట్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుక్కరా యసముద్రం విద్యార్థిని బి చరిత 9వ తరగతి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యంత ప్రతిభ కనబరిచి అనంతపురం జిల్లా జట్టు తతీయ స్థానం రావడానికి తన వంతు కషి చేసిందని గోపాల్‌రెడ్డి పీడి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరి చిన చరితకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.శారద మెమెంటో, మెడల్‌తో సత్కరించి అభినందనలు తెలియజేశారు. లలితమ్మ పిడి, ఉపాధ్యాయ బందం అభినందించారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఓబుల దేవర చెరువు ఆగస్టు 01 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్ట్ పరిశీలన కోసం పెనుగొండలో కియా పరిశ్రమను సందర్శించి గురువారం ఓబుల దేవర చెరువు మీదుగా కదిరికి వస్తున్న సందర్భంగా చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం మంగళవారం స్థానిక ఐటిఐ కాలేజ్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతుందని ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ప్రభుత్వంలో బటన్ నొక్కుడు బాదుడే బాదుడు ప్రతి వస్తువు పైన రేట్లు పెంచి నిత్యవసర సరుకులు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలందరూ కలిసి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజవర్గంలో 193 చెరువులు నింపేయాల డిపిఆర్ రెడీ చేసింది నేనేనని 193 చెరువులు నింపేది నేనేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రము అన్ని విధాల అభివద్ధి చెందుతుందని ఆయన అన్నారు. గురువారం చంద్రబాబు పర్యటన ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర. బీసీ సెల్ అధికార ప్రతినిధి కాలే నాయక్. మాజీ కన్వీనర్ రాజారెడ్డి. సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పిట్ట ప్రభాకర్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి సుధాకర్. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆంజినప్ప. హిందూపురం పార్లమెంటరీ రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్. జిల్లా మైనార్టీ కార్యదర్శి ఆరిఫ్ ఖాన్. ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బడిశం రామాంజనేయులు. నియోజవర్గ నాయకులు ఓబుల్ రెడ్డి. గండికోట ఇర్షాద్. తుమ్మల మహబూబ్ బాషా. గంగాద్రి. షబ్బీర్. నిజాం. మండల మైనార్టీ అధ్యక్షుడు షాను. సర్పంచ్ శంకర్ రెడ్డి. నాయకులు బోయపల్లి శివారెడ్డి. డాక్టర్ కష్ణమూర్తి. తెలుగు యువత పార్లమెంటరీ కార్యదర్శి జయచంద్ర రెడ్డి. సునీల్. శ్రీనివాసులు. రామాంజి బోనాల. డ్రిప్ నాగరాజు. చాంద్ బాషా .బోయపాటి నంద కిషోర్. వెంకట రంగారెడ్డి. అంజన్ రెడ్డి. ఎద్దుల కరుణాకర్ రెడ్డి, ఈడగొ ట్టు ఆంజనేయులు.మహిళా నాయకురాలుమస్తానమ్మ. పాల్గొన్నారు.

డీలర్లు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

- ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలి
- ఎమ్మెల్యే తిప్పేస్వామి



మడకశిర, ఆగస్టు 01, మనంన్యూస్: గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిత్యావసర సరుకులు పంపిణీ డీలర్లు తమ వంతు బాధ్యతగా పాటుపడాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు.సోమవారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో మండలం,నగర పంచాయతీల పరిధిలోని డీలర్లుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని చౌక ధాన్యపు డిపో డీలర్లు పారదర్శకంగా నిత్యవసర సరుకులను సరఫరా చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అయన అడిగి తెలుసుకున్నారు.ఎండియు ఆపరేటర్లు ఇంటింటా సరుకులను పంపిణీ నిర్వహణ పైఆరా తీశారు. డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కారానికి తన వంతుకషి చేస్తానన్నారు.అదేవిదంగా డీలర్లు కూడా పార్టీకి అండగా ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అయన కోరారు. ఇంటింటా ఎండియు ఆపరేటర్లు రేషన్ కార్డు లబ్ధిదారులకు సక్రమంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే విధంగా డీలర్లు చూడాలన్నారు.సరుకుల పంపిణీలో ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే అలాంటివారిపై చర్యలు తప్పవాన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతనానికి డీలర్ల తమ వంతు బాధ్యతగా పాటు పడాల్సిందిగా పలు సూచనలు,సలహాలునిచ్చారు.వివిధ అంశాలపై డీలర్లతో చర్చించారు.

డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనసన్మానం:

మండలంతో పాటు నగరపంచాయతీలకు చెందిన డీలర్లు సమావేశం సందర్భంగా డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి శాలువాకప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కవిత సత్యనారాయణ రెడ్డి,నగరపంచాయతీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజు, సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి,మాజీ ఎంపిపి బొజ్జప్ప, తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు తిమ్మప్ప. డీలర్ల సంఘం అధ్యక్షులు పరమేష్,జగన్నాథ్ రెడ్డి, మండలంతో పాటు, నగరపంచాయతీ లోని డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం చంద్రబాబు పెనుకొండ పర్యటనను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే ఇంచార్జీ ఈరన్న

మడకశిర, ఆగస్టు 01, మనం న్యూస్: ఈనెల 3న గురువారం మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పెనుకొండ పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా స్థానిక మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న తెలిపారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆగస్ట్ 3వ తేదీన పెనుకొండ సమీపంలోని గొల్లపల్లి రిజర్వాయర్ పరిశీలనకు విచ్చేస్తున్నారన్నారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్ట్‌లు పేరుతో ఏవిదంగా వైస్సార్సీపీ ప్రభుత్వం రాయలసీమ రైతాంగాన్ని నిండా ముంచేత్తిన విషయాన్ని ప్రజలముందు పెట్టడానికి బాబు రాయలసీమ పర్య టనకు వస్తున్నారన్నారు. అందులో భాగంగా ఉమ్మడి అనంత పూరం జిల్లాలో 3వ తేదీన పర్యటన ఉంటుందన్నారు. దీనిలో భాగంగానే శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటిస్తున్నందున మడకశిర నియోజకవర్గం ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని పర్యటనను విజ యవంతం చేయాల్సిందిగా అయన కోరారు.పెనుకొండ నియోజ కవర్గంకు మడకశిర బ్రాంచ్ కెనాల్ లో అంతర్భాగం అయిన గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తిచేసి పెనుకొండ నియోజకవర్గంలో అనేక చెరువులకు నీళ్లు నింపడంతో పాటు మడకశిరమండలంనకు కష్ణ జలాలను ఇచ్చిన రైతు బాంధవుడు నారా చంద్రబాబు నాయుడునన్నారు. అదేవిదంగా కియా ఇండస్ట్రియల్ హబ్ ద్వారా వేలమందికి ఉపాధి ఇచ్చిన ఘనత టిడిపి దక్కు తుందన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరుతో అన్ని ప్రాజెక్ట్ లను రద్దుచేసి రాయలసీమకు జగన్మోహన్ రెడ్డి తీరని మోసం,ద్రోహం చేసార న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వత్థామప్ప, మాజీ మండల్ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, నాయకులు శివానంద, ఈశ్వర్ సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ సీమ ద్రోహి

- వైసీపీ హయాంలో సాగునీటి రంగానికి తీవ్ర నష్టం
- సీమ కల్పతరువు ముచ్చుమర్రి ప్రాజెక్ట్
- సాగుతాగునీటిని అందించే గేట్‌వే బనకచర్ల
- హంద్రీనీవా, గాలేరు నగరి ఇక్కడే ప్రారంభం
- కర్నూలు జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటన

కర్నూలు, ఆగస్టు 1 (మనం న్యూస్): రాష్ట్రంలో వైసీపీ హాయాం లో సాగునీటి రంగానికి తీవ్ర నష్టం జరిగిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వైసిపి ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల ఇరిగేషన్ రంగం రివర్స్ అయ్యిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టీడీపీ యుద్ధభేరి ప్రకటించింది. ఇందులో భాగం గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల పరిశీలన చేపట్టిన చంద్రబాబు ప్రజల ను చైతన్య వంతులను చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొలిరోజు నందికొట్కూరు నుంచి పాతపట్నం యుద్ధభేరి యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇక్కడ బయలుదేరి 2,500 కిలోమీటర్లు తిరిగి, ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకువస్తాను.సీమకు నీటిసమస్య లేకుం డా చేసే కల్పతరువు ముచ్చుమర్రి ప్రాజెక్ట్. దాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేశాను. రాయసీమలో ప్రాజెక్టులు తెచ్చింది టీడీపీనే అని అన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించే గేట్‌వే బనకచర్ల. ఒకప్పుడు రాయలసీమలో నీటికోసం ఆందోళనలు జరిగాయి. 1983లో ఎన్టీఆర్ వచ్చాకే సీమ దశమారింది. ఎస్.ఆర్.బీ.సీ తీసుకొ చ్చి రాయలసీమను సస్యశ్యామలం చేసిన ఘనుడు ఎన్టీఆర్. తెలుగు గంగ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముగ్గురు ముఖ్యమంత్రులు, ప్రధానమం త్రిని ఎన్టీఆర్ ఒప్పించారు. కాలువల ద్వారానే నీరువెళ్లాలి.. దారిపొ డవునా మా రైతులకు నీరు అందాలని చెప్పి తెలుగుగంగద్వారా చెన్నైకి కృష్ణా జలాలు తరలించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్. ఇక్కడి హంద్రీనదిపై నిర్మితమైన ప్రాజెక్ట్ నుంచి చిత్తూరు జిల్లాలోని నీవా న దికి నీళ్లు అందించడంకోసం కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించేలా చేపట్టిన ప్రాజెక్ట్ హంద్రీనీవా. గాలేరు నగరి ఇక్కడే ప్రారంభమైంది. గాలేరు నుంచి నగరి వరకు నీళ్లివ్వా లని ఆలోచనచేసిన ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్టులు ప్రారంభించింది తెలుగు దేశంపార్టీ. సీమకు నీళ్లిచ్చింది తెలుగుదేశంపార్టీ. ఎన్టీఆర్. అయితే సీ మకు నీళ్లు లేకుండా చేసింది జగన్ రెడ్డే. తెలుగుగంగ, హంద్రీనీవా, ముచ్చుమర్రి, ఎస్.ఆర్.బీ.సీ ప్రాజెక్టుల్ని ప్రారంభించింది తెలుగుదే శమే. రాఘవేంద్ర, సిద్దాపురం, గుండ్రేవుల, వేదవతి, వెలుగోడు, బ నకచర్లపనులు ప్రారంభిస్తే, ఇతను వాటిని నాశనం చేశాడు. సీమ లోని ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసిన చరిత్రహీనుడు ఈ ముఖ్య మంత్రి. నేను వచ్చాక సీమలోని నీటి ఎద్దడి సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాను. ఏటా సముద్రం పాలవుతున్న 3టీఎంసీల గోదావరి నీటిని సీమకు తరలించాలని సంకల్పించాను. ఒక్క అవకాశమివ్వండి అని ఒకవ్యక్తి వచ్చాడు.. అదే అతనికి చివరి అవకాశం. ముద్దులుపె ట్టిన వాడు..ఇప్పుడు మిమ్మల్ని పిడిగుద్దులు గుద్దుతున్నాడు. అన్యా యం చేశాడు. రాయలసీమకు తీరని ద్రోహం చేశాడు అంటూ చంద్ర బాబు విమర్శలు గుప్పించాడు. ప్రాజెక్టుల పూర్తికి ఖర్చు ఎందుకు పె ట్టలేదు. నేను సాగునీటిరంగానికి రూ.68వేలకోట్లు ఖర్చుపెడితే, ఈ యన మొత్తం కలిపి పెట్టిన ఖర్చు రూ.22 వేలకోట్లు. రాయలసీమలో సాగునీటిరంగానికి నేను రూ.12,400 కోట్లు ఖర్చుపెడితే, రాయల సీమ ద్రోహి ఖర్చుపెట్టింది కేవలం రూ.2 వేలకోట్లు. దీనికి ఏం స మాధానం చెబుతాడు? సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రకటించ డానికే వచ్చాను. బూతులు తిట్టడం, సైకోగా ప్రవర్తించడం కాకుండా అడిగిన వాటికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి. సమాధా నం చెప్పలేకపోతేక, ముక్కు సీమనేలకు రాసి ప్రజలకు బహిరం గక్ష మాపణ చెప్పి ఇంటికిపోవాలని సవాల్ చేస్తున్నా అని అన్నారు. రూ. 10 లక్షల కోట్ల అప్పులు తెచ్చి, సీమలోని ప్రాజెక్టులకు తూతూ మం త్రంగా రూ.2వేలకోట్లు ఖర్చు పెట్టాడు. ప్రజలసొమ్ము, అప్పులసొ మ్ము అంతా అవినీతిపాలైంది. గుంతలు పూడ్చలేని వాడు మూడు రాజధానులు కడతాడా అన్నాడు. ఈ ప్రభుత్వం ఇంక ఉండేది 6నెల లు. తమ్ముళ్లకు ఉద్యోగాలతో న్యాయం జరిగిందా. సిగ్గుతో అందరం తలదించుకునే పరిస్థితి తీసుకొచ్చాడు. కర్నూలుకు న్యాయరాజధాని తీసుకొచ్చాడా నేనే ఇక్కడ రూ.90కోట్లతో విమానాశ్రయం కట్టించా. దానికి ఈ ముఖ్య మంత్రి మరలా రిబ్బన్ కట్ చేసి, తన పేరు పెట్టుకున్నాడు. స్టిక్కర్ ముఖ్యమంత్రి, పనికిమాలిన ముఖ్యమంత్రికి ధైర్య ముంటే నందికొ ట్కూరుకు వచ్చి ప్రజలకు సమాధానం చెప్పాలని స వాల్ చేశారు. సీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? నేను తీసు కొచ్చిన పదివేల ఎకరాల పారిశ్రామివాడ పూర్తయితే ఇక్కడి యువ తకు ఇక్కడే ఉద్యోగాలు లభించేవని అన్నారు. ప్రపంచంలో అతిపెద్దదైన సోలార్ పార్క్ ఏర్పాటుచేస్తే, ఈ ముఖ్యమంత్రి లంచాల కోసం దాన్ని ఇప్పటివరకు ఆపేశాడు. జైన్ ఇరిగేషన్ ద్వారా రూ.365కోట్ల తో ఆహారశుద్ధి పరిశ్రమ తీసుకొస్తే, వారు పారిపోయే పరిస్థితి తీసుకొ చ్చాడు. అయోవా విశ్వవిద్యాలయం సహకారంతో విత్తన ఉత్పత్తి కేం ద్రాన్ని నందికొట్కూరులో ప్రారంభించాను. అది పూర్తయితే ఈ ప్రాం తం దేశానికే విత్తన రాజధానిగా నిలిచేది. రామ్ కో సిమెంట్ పరిశ్రమ, ఉర్దూ యూనివర్శిటీ, జగన్నాథగుట్టపై ట్రిపుల్ ఐటీ తీసుకొచ్చాం. కర్నూలు ఆసుపత్రిని అభివృద్ధి చేశాం. అలగనూరు రిజర్వాయర్ నుంచి నందికొట్కూరుకు తాగునీరు ఇవ్వడానికి రూ.110కోట్లు మంజూరు చేశాం. నాలుగు న్నరేళ్లలో ఒక్క పని జరిగిందా? అంటూ ప్రశ్నల గుప్పించారు. సాగునీటి ప్రాజెక్టులు లేవు.. పరిశ్రమలు లేవు.. తాగునీరు లేదు. ఇక్కడి నాయకులు ఇళ్లపట్టాల పేరుతో పేదల భూ ములు రూ.5లక్షలకు కొని, రూ.60 లక్షలకు అమ్ముకున్నారు. నాణ్యత లేని మద్యంలో ప్రజల ప్రాణాలను హరిస్తున్న జగన్ తెలంగాణ మద్యం అమ్ముతున్నారు. ఇక్కడ ఒక మహానాయకుడు ఉన్నాడు.. విర్ర వీగుతున్నాడు. గట్టిగా అరవడం, రౌడీయిజం చేయకుండా సేవచేసి ప్రజల మనసులు గెలవండి. ఈ వైసీపీ నాయకుల్ని మురికి కాలువలో ముంచితే అప్పుడైనా బుద్ధి వస్తుందేమో? అని చంద్రబాబు అన్నారు. బటన్ నొక్కుడు కంటే బటన్ బొక్కుడు ఎక్కువైంది. పైన 10రూపాయలకు బటన్ నొక్కుతాడు. 90 రూపాయలు కాజేస్తాడు. అ న్నింట్లో అవినీతే. మీరు తాగే మద్యం అసలు మద్యమేనా? నాశిరకం మద్యం ధరలు పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నాడు. మద్యంపై వచ్చే ఆదాయమంతా తాడేపల్లి కొంపకు పోతోంది. నాణ్యతలేని మ ద్యంతో మీప్రాణాలు తీస్తున్నాడు. మద్యం ధరలు పెంచి జగన్ దోచు కుంటున్నాడు. మద్యం ధరల దోపిడి నుంచి నియంత్రిస్తా.. నాణ్యత లేని మద్యాన్ని లేకుండా చేయడంతో పాటు మద్యం ధరలు తగ్గిస్తాను. ఇక్కడుండే మీకు ఇసుక దొరకదు.. ఇక్కడి ఇసుక హైదరాబాద్, బెంగుళూరుకు పోతోంది. ఇసుకదందా.. మద్యం దందా.. ఖనిజాల దోపిడీ. విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ఈ సొమ్మంతా ఎటుపోతోందన్నారు. రాష్ట్రంలో సోలార్, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తిచేస్తే విద్యు త్ ఛార్జీలు పెంచాల్సిన పనిలేదు. మనకున్న వనరుల్ని సద్వినియోగం చేసుకుంటే, భారతదేశం ప్రపంచంలోనే అగ్రదేశమవుతుంది. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నూతన విద్యుత్ పాలసీ తీసుకొచ్చి, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం. మంచి మద్యాన్ని తక్కువ ధరకే అందిస్తాం. మహానాడులో సూపర్ సిక్స్ ప్రకటించాను. మహిళలు, రైతులు, యువత భవితకు అనేక పథకాలు ప్రకటించాను. నాకష్టమంతా ప్రజల కోసమే. వారి సంతోషమే నా సంతోషం. యువగళం సూపర్ హిట్ అయ్యింది. యువతలో చైతన్యం వచ్చింది. నేనెప్పుడూ సింహాన్నే: ఈ సైకో ముఖ్యమంత్రి నన్ను ఒకమాటన్నాడు. నేను ఎప్పుడూ సింహాన్నే. సింహంగానే బతుకుతా. నా వయస్సుని తప్పుపట్టాడు. ఈ ముఖ్యమంత్రి నాతో పోటీపడి పనిచేయగలడా? రాత్రి మొత్రం పనిచే సినా తెల్లారి మరలా ఉత్సాహంగా పనిచేస్తాను. 20ఏళ్ల తర్వాత జరగ బోయేది ముందే ఆలోచించి, దానికి అనుగుణంగా ప్రణాళికలు వేస్తా ను. ప్రతి ఎకరాకు నీరు, ప్రతి తమ్ముడికి ఉద్యోగం, ప్రతిమహిళ కళ్ల ల్లో సంతోషం. ఇవన్నీ చేస్తాను. తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ 1 గా ఉండటానికి పనిచేస్తాను. తెలుగువాడు తలసరి ఆదాయార్జనలో ముందున్నాడు. ఫ్రస్టేషన్ తో శాపనార్థాలు పెడితే భయపడను. రా యలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2 వేల కోట్లు ఖర్చుపెట్టిన మీరు రాయలసీమ ద్రోహం. కాదా? నీరే మన భవిష్యత్ అని తెలుసుకోండి. విద్యుత్ వస్తుంది.. పరిశ్రమలు వస్తాయి.. పంటలు పండుతాయి. 2019లో ఈ సైకో రాకపోతే, ఏపీ తెలంగాణను మించిపోయేది. అక్కడి వారు ఎవరూ సైకోల్లా విధ్వంసం చేయలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే, మా పిల్లలు గర్వపడేలా పరిశ్రమలు తీసుకొస్తాను. పోలవరం పూర్తిచేస్తాను అని చంద్రబాబు ప్రకటించారు. కర్నూలు జిల్లాలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన సంద ర్భంగా ఓర్వకల్ ఎయిర్ పోర్టు వద్ద పార్టీ అధినేతకు ఘన స్వాగతం పలికారు.

విద్యార్థి నిఖిత భౌతిక దేహానికి నివాళులు

- టిడిపి మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, నిమ్మల అంబరీష్

గోరంట్ల, ఆగస్టు 01, మనం న్యూస్: మండల పరిధిలోని పుట్ట గుండ్లపల్లి పంచాయతీ బూచేపల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి పుష్పలత ఏకైక కుమార్తె నిఖితా రెడ్డి(15) మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ మతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ టిడిపి మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార సమితి డైరెక్టర్ ఎంపీ నిమ్మల కిష్టప్ప కుమారుడు నిమ్మల అంబరీష్ నిఖిత రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిఖితా రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని,నిఖిత కుటుంబ సభ్యులకు మనో ధైర్యంగా ఉండాలని తెలుపుతూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'అల్లూరి' మనవడు 'శ్రీరామరాజు' ఘన సన్మానం

తిరుపతి, ఆగష్టు 1, మనం న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యము వీరుడు, మన సుక్షత్రియుడు శ్రీ అల్లూరి సీతారామరాజు మనుమడు అల్లూరి శ్రీరామరాజు గారితో తి. తి .దేవస్థానం క్షత్రియ ఉద్యోగులు, స్థానిక క్షత్రియ సోదరుల ఆత్మీయ సమావేశము జరిగింది. ఈ సదర్భంగా క్షత్రియ ఉద్యోగుల సంఘము సభ్యులు పి.రుక్మాంగద రాజు, ఎస్.గోపినాధ రాజు, నవీన్ కుమా ర్ రాజు, మధుసూదన్ రాజు, సుందర్ రాజు, ఎస్టీ ఆర్ ఏఖీ ప్రతిని ధి సుకుమార్ రాజు, శ్రీనివాసులు రాజు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. క్షత్రియ సోదరుల ఆత్మీయ అభినందనలకు శ్రీ రామ రాజు సంతోషించి తిరుపతి అల్లూరి సీతారామ రాజు విగ్రహం ఏర్పాటు చేయలని విజ్ఞప్ప చేశారు.

అరుణకుమారిని గజమాలతో సత్కరించిన జగన్నాథం

- సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం

తిరుపతి, ఆగస్టు 1, మనం న్యూస్ : మాజీ మంత్రి గల్లా అరుణకుమారికి గజమాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినసా ధికార కమిటీ సభ్యులు జగన్నాథంకుటుంబ సభ్యులతో అరుణ కు మారి పుట్టినరోజు సందర్భంగా అమర రాజా బ్యాటరీ ఫ్యా క్టరీ ఆవరణంలోనిఅరుణ కుమారి నివాసం వద్ద జరుగుతున్న పుట్టినరో జు వేడుకల్లో జగన్నాథం తన కుటుంబ సభ్యులతో ఆమె ను కలిసి గజమాలతో సత్కరించిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌వి వైద్య కళాశాల అడ్మిషన్స్ ప్రారంభం

- తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలో యం.బి.బి.ఎస్. కోర్సు లో ఆల్ ఇండియా నీట్ కోట అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం

తిరుపతి, ఆగస్టు 1, మనం న్యూస్ : మంగళవారము ఎస్వి వైద్య కళాశాలో యం.బి.బి.ఎస్. కోర్సు నందు 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది.నీట్ ఎంట్రన్స్ ద్వారా (అల్ ఇండియా కోటా లో) ర్యాంకులను సాధించిన మెడికల్ విద్యార్థులు ఎస్.వి వైద్య కళాశాల నందు తిరుపతి పట్టణానికి చెందిన ఎస్టీ కేటగిరీ క్రింద బి.బాలవర్ధన్ రాథోడ్, యం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం పొందారు. తిరుపతి కి చెందిన విద్యార్థి 536 మార్కులు పొంది జాతీయ స్థాయిలో 75,443 ర్యాంకుసాధించి ఎస్ వి వైద్య కళాశాలలో మొదటి అడ్మిషన్ పొందారు. ఈ రోజు ఇద్దరు విద్యార్థులు - యం.బి.బి.ఎస్.లో అడ్మిషన్స్ పొందారు. ఈ కార్యక్రమానికి ఎస్ వి.వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర దేవి (అకాడమిక్) అడ్మిషన్స్ పొందిన విద్యార్థినులకు అభినందన లు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, సామాజిక వై ద్య విభాగాధిపతి, డాక్టర్ ఆది నటేష్, మరియు విద్యార్థి తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ కళ్యాణ వెంకన్న



చంద్రగిరి, ఆగస్టు 1, మనం న్యూస్ : పౌర్ణమిని పురస్క రించుకు ని శ్రీనివాసమంగా పురంలోని శ్రీ క ళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆల యంలో మంగళవారం రాత్రి కళ్యాణ వెంకన్న ఉభయ దేవే రులతో కలిసి గరుడ వాహనంపై ఊరేగుతూ ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గోవింద నామాలతో భక్తుల నినాదాలు శ్రీ నివాస మంగాపురంలో మారు మ్రోగాయి. అడుగడుగు నా భక్తులు స్వామి వారికి హారతులు ఇచ్చారు. మంగళవాయిద్యాలు భజన బృందాలు ముందు సాగుతుండగా భక్తులను కరుణిస్తూ, స్వామివారు మాడవీధిలో విహరించి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణిడె ప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏ ఈ ఓ గోపీనాథ్, సూప రింటెం డెంట్ చెంగల్రాయలు, ఆలయ అధికారి కిరణ్ కుమార్, ఆర్జితం అధికారి అనంబట్టు ధన శేఖర్ , చంద్రగిరి ఎస్ఐ వంశీధర్, సుధాకర్, అర్చకులు శ్రీ బాలాజీ రంగ కుమార్, సంతాన కృష్ణన్ అధ్యాపక, డాక్టర్ లక్ష్మి రాజేష్ స్వామి, విష్ణు స్వామి, రమణయ్య జమేధర్లుమంకు. చిరంజీవులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎయిర్ ఇండియా సీఈఓతో ఎంపీ గురుమూర్తి భేటీ

తిరుపతి, ఆగస్టు 1, మనం న్యూస్ : ఢిల్లీలో నేడు ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అలోక్ సింగ్ ని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఎయిర్ ఇండియా కార్యాలయంలో కలిశారు. ఆయనకి శ్రీవారి పుష్ప ప్రసాదంతో త యారు చేసిన జ్ఞాపికను అందజేశారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి కువైట్‌కు నేరుగా ఎయిర్ ఇండియా ద్వారా అంతర్జాతీయ విమానాలు నడపాలని అభ్యర్థించారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇటీవలి కాలంలో పెరుగుతున్న ప్రజాదరణ గురించి ఆయనకి చెబుతూ అంతర్జాతీయ విమానాలు నడపడం వలన ఈ ప్రాంతంలో అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయనకి వివరించారు. అందుకు ఎయిర్ ఇండియా సీఈఓ అలోక్ సింగ్ సానుకూలంగా స్పందించారని త్వరలో కొత్త విమానాలు రానున్నాయని సెప్టెంబర్ నుండి జనవరి మధ్యలో తిరుపతి నుండి కువైట్ కి విమానం నడిపేందుకు చర్యలు తీసుకొంటామని చెప్పారని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.

హథీరాం జీ మఠం మహంతుపై చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ధార్మిక పరిషత్ ద్వారానే ఆ మహంతుపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉపక్రమించిందన్నారు. రాష్ట్ర ధార్మిక పరిషత్ ద్వారా హథీరాం జీ మఠం మహంత్‌గా ఉన్న అర్జున్ దాస్‌ను సస్పెండ్ చేసి ఆ మఠానికి ఒక ఫిట్ పర్సన్ని నియమించడం జరిగిందన్నారు. అయితే అర్జున్ దాస్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు త్రిసభ్య కమిటీని నియమించడం జరిగింద న్నారు. ఈ అంశాన్ని త్రిసభ్య క మిటి పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి 16 ఆరోపణలను ధృవీ కరిస్తూ ఆధారాలతో నివేదికను అందజేయడం జరిగిందన్నారు. ఈ సమగ్ర నివేదికను రాష్ట్ర ధార్మిక పరిషత్ పూర్తి స్థాయిలో పరిశీలించిన తదుపరి అర్జున్ దాస్‌పై చర్యలు తీసుకునేందుకు నిర్ణయించండం జ రిగిందని ఆయన తెలిపారు. సనాతన హిందూ ధర్మం ప్రాముఖ్యత ను, ప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ధర్మ ప్రచా ర పరిషత్ ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్మ ప్రచార పరిషత్ ఈ నెల 6న అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి సనాతన హిందూ ధర్మ ప్రచార కార్య క్ర మాన్ని ప్రారంభించి నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా అన్నవరం చుట్టుప్రక్కలనున్న దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రవచనాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక కళాకారులను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేసి వారికి పారితోషకాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రంలో ఇప్పటి వరకూ చేపట్టిన 1,917 దేవాలయాలను ఈ ఏడాది నవంబరు మాసానికల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. టి.టి.డి. సహ కారంతో చేపట్టిన ఈ దేవాలయాల నిర్మాణాల్లో ఇప్పటికే 200 దేవా లయాల నిర్మాణాలు పూర్తయ్యాయని, 912 వివిధ దశల్లో ఉన్నాయని మిగిలిన 798 దేవాలయాల శంకుస్థాపనలను త్వరలో చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇవి కాక మరో 870 దేవాలయాల మంజూరీకై ప్ర తిపాదలను టి.టి.డి.కి పంపడం జరిగిందని, త్వరలోనే ఆ దేవాలయాలను అన్నింటినీ మంజూరు చేస్తామని టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ అధికారి తెలిపారన్నారు. ప్రత్యేకించి ఏజన్సీతో పాటు పలు వెనుకబడి న ప్రాంతాల్లో ఈ దేవాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు స్థానిక సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీలకు అడ్వా న్సుగా రూ.2.00 లక్షల చొప్పున నిధులను విడుదల చేయడమైంద న్నారు. అదే విధంగా ప్రతి 30 దేవాలయాలకు ఒక సహాయక ఇంజ నీరును నియమించి నిర్మాణ పనులను వేగవంతం చేయడం జరిగిం దన్నారు. నిర్మాణ పనులను ప్రతి 15 రోజులకు ఒక సారి సమీక్షిస్తూ ఆ ప్రగతిని దేవాదాయ, ధర్మాదాయ శాఖ పోర్టల్ డాష్ బోర్డులో ఉం చడం జరుగుతుందని ఆయన తెలిపారు భక్తులతో మర్యాదగా ప్రవర్తిసూ వారికి మంచి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో దేవాలయాల్లో పనిచేసే డిప్యూటీ ఇ.ఓ., అసిస్టెంట్ ఇ.ఓ., సూపరింటెండెంట్, సీని యర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు ఒకే సెక్షన్ లో పనిచేయ కుం డా మూడు మాసాలకు ఒక సారి రొటేషన్ పద్ధతిపై మార్చే విధానం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ విదానం వల్ల ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తి కూడా పోయిందని, వారంతా ఎం తో సంతోషంగా, సంతృప్తిగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ రొటే షన్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయడం జరుగుచున్నదని, ఆ వివరాలు అన్ని డాష్ బోర్డులో ఉంచడం జరుగుచున్నదన్నారు.

కడప ఉక్కు సాధనకు కలిసి రండి

శ్రీకాళహస్తి, ఆగస్టు 1, మనం న్యూస్: రాయలసీమ జిల్లాల హక్కు-కడప ఉక్కు పరిశ్రమ సాధనకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని సిపిఎం నియోజవర్గ ఇన్చార్జి అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపన సాధ్యం కాదన్న కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ మాటలను నిరసిస్తూ మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ రాయలసీమకు బిజెపి తీరని ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. రాయలసీమ జిల్లాలకు ఒక్క కేంద్ర పరిశ్రమ కూడా లేకుండా మొండిచెయ్యి చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ఉక్కు పరిశ్రమ లాభదాయకం కాదనీ, స్థాపన సాధ్యం కాదని కేంద్ర మంత్రి చెప్పడం హాస్యాస్పదమన్నారు. మరి కడప ఉక్కు లాభదాయకం కానప్పుడు జిందాల్ కంపెనీకి ఎలా లాభాన్ని చేకూరుస్తుందని ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాలకు తలమానికంగా నిలుస్తుందనుకున్న మన్నవరం బెల్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటుంది బిజెపి కాదా అని ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాలకు బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంటే అధికార పార్టీవైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన ఎందుకు నిలదీయడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు తెగనమ్మేస్తున్న బిజెపితో ఆ మూడు పార్టీలు అంటకాగడం దేనికి సంకేత మన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తున్న బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన రాజకీయ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఇకనైనా రాష్ట్ర ప్రయోజనాల రీత్యా కడప ఉక్కు సాధన కోసం రాజకీయ పార్టీలు కలిసి రావాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారిణికి వినతి పత్రం అందజేశారు. దాసరి జనార్దన్, గంధం మణి, పెనగడం గురవయ్య, నాగరాజు, కుమార్, వెలివేంద్రం, రాజా, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు
- సోషల్ మీడియాదే అగ్ర స్థానం
- ఉత్తరాలు, ల్యాండ్ ఫోన్లకు కాలం చెల్లింది
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్): సమాచార పంపిణీలో సోషల్ మీడియాదే కీలకమని, ఉత్తరాలు, ల్యాండ్ లైన్ ఫోన్లకు కాలం చెల్లిందని, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు వచ్చాయని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోసువాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిల ప్రజాప్రతినిధులు, అన్నీ స్థాయిల పార్టీ బాధ్యులకు సోషల్ మీడియా శిక్షణా శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఒకప్పుడు గోడరాతలు, బట్ట బ్యానర్లు, ఒక చిన్న జీపులదే గొప్ప ప్రచారం అన్నారు. నేడు ఆధునిక యుగంలో సంపూర్ణంగా పరిస్థితి మారిపోయిందన్నారు. దానిని నేర్చుకునొ ఆచరించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. జీవితం నేర్పిన పాఠాల నుండి ప్రజలు ఎంతో నేర్చుకుంటూ అన్ని విషయాలను తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రజలకు ఏమీ తెలియదు అనుకుంటే మనకన్నా అమాయకులు ఎవ్వరూ ఉండరన్నారు. ఒకప్పటి రెండు, మూడు పత్రికల స్థానంలో వందల, వేల పత్రికలు వచ్చాయని, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు జరిగాయన్నారు. మారిన వార్తా ప్రపంచంలో సోషల్ మీడియాదే అగ్రస్థానమని, ఈ-పేపర్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పెబ్బేరు రహదారిలో ముందు చూపుతో వే సైడ్ మార్కెట్ ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 64 మినీ లిఫ్ట్‌ల ఏర్పాటు, వనపర్తికి జెఎన్‌టియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, దేశంలోనే తొలి వ్యవసాయ డిగ్రీ కళాశాల వనపర్తిలో నెలకొల్పినట్లు తెలిపారు. క్షయ వ్యాధి గ్రస్తులకు బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని, కేంద్ర మంత్రి సుక్ మాండవీయ ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో అభినందించారని గుర్తు చేశారు. సిఎం కేసిఆర్ సహకారంతో మొదట 5 చెక్ డ్యాంలు తెచ్చి 55 రోజుల్లో నిర్మించామని, త్వరగా నిర్మించినందుకు సిఎం కేసిఆర్ మరో 11 చెక్ డ్యాంలు మంజూరు చేశారని తెలిపారు. మంత్రిగా ఉండి రాష్ట్రంలో అత్యధిక పల్లె నిద్రలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దివంగత గాయకుడు, కవి సాయి చంద్ సేవలు గొప్పవన్నారు. తెలంగాణ ప్రకటన వచ్చిన వెంటనే వనపర్తిలో కళాకారులకు 'పాటకు సత్కారం' పేరుతో 200 మందిని సన్మానించినట్లు మంత్రి చెప్పారు. 2014 ఎన్నికల్లో ఓడిపోయినా.. వనపర్తి అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. 2018లో నా పనిని గమనించిన ప్రజలు జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా శిక్షణా తరగతుల చైర్మన్ పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, సోషల్ మీడియా శిక్షకులు సత్యప్రసాద్ పెద్దపల్లి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం జోరందుకుంది. అభివృద్ధిపై ఇరు పార్టీల నాయకులు సవాల్‌కు ప్రతి సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఏఐసిసి క్రమ శిక్షణ కమిటీ అధ్యక్షులు చిన్నారెడ్డిన జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేతనైతే వనపపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధితోపాటు అవినీతిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు రంగులేసి తామేదో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే కల్వకుర్తి ఎత్తిపోతల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత నాయకులు కాల్వకు గండికొట్టి చెరువులను నింపినంత మాత్రాన అభివృద్ధి అవుతుందాని అని ప్రశ్నించారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న గుట్టలను, చెరువులను తవ్వుతూ మట్టి దందా, ఇసుక దందాలు, భూ కబ్జాలకు తె రలేపారన్నారు. 30ఏళ్ల కాలంలో ఎక్కడ అవినీతి, ఆరోపణలు చేయని మాపై నిత్యం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు మాట్లాడి సరి కాదన్నారు. రాష్ట్రలో ఉన్న అన్నీ పార్టీలకి మారతూ స్వార్థపూరిత రాజకీయాలు చేసే నాయకులకు త్వరలోనే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వనపర్తి, అలంపూర్, పాన్‌గల్, పెద్దమందడితోపాటు పలు ప్రాంతాల్లో భూ కబ్జాలు చేస్తూ ఆస్తులు కూడగట్టుకోవడం రాజకీయం కాదని హితబోధ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు గాకముందు, 2014 తర్వాత, అంతకు ముందు వారికున్న ఆస్తులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యతగల నాయకులతో పాటు కార్యకర్తలు సైతం విపరీతమైన అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారని విమర్శించారు. అసైన్మెంట్ భూములను, దేవుని మాణ్యాలను సైతం ఆక్రమణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్ మియా, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్ధన్, కౌన్సిలర్లు సుమిత్ర యాదవ్, జయసుధ మధు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మియా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి.వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి, మన్నెంకొండ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సర్పంచు వెంకట్ నారాయణ పాండురావు, పెద్దమందడి మండల అధ్యక్షోఉలు పెంటన్న, వీపనగండ్ల మండల అధ్యక్షులు వీరన్న, పాన్‌గల్ మండల అధ్యక్షులు మధు సూదన్ రెడ్డి, మెంటపల్లి రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రవీన్ కుమార్ రెడ్డి, కురుమయ్య, గోవర్ధన్ రెడ్డి, రవి సాగర్, గంగాధర్, నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయాలి

- ఆరోగ్య సమాజానికి వైద్యశాఖలు మూలాధారం
- క్షేత స్థాయిలో ఎంఇఓలతో సమావేశాలు నిర్వహించాలి
- ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి
- జిల్లా జెడ్పీ చైర్మన్ ఆర్ లోక్‌నాథ్ రెడ్డి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని, శక్తి సామర్థ్యాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా జెడ్పీ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి సూచించారు. జెడ్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 4వ. స్థాయి సంఘ సమావేశానికి జెడ్పీ చైర్మన్ అధ్యక్షత వహించారు. విద్య, వైద్యంపై జిల్లా అధికారుల నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని, విద్యా శాఖలో అలసత్వం పనికి రాదని సూ చించారు. క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో ఎంఇఓలతో సమావేశాలు నిర్వహిస్తూ తగిన సూచనలు జారీ చేయాలని జిల్లా అధికారిని ఆదేశించారు. ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జా6గత్తలు, బాధ్యతలపై అవగాహన కల్పించాలని చెప్పారు. వసతి గృహాలు, పాఠశాలలు, గురుకులాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇందుకు పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. వంటలు వండేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అమరచింతలో జరిగిన సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత బాధ్యతలను పెంచేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు తప్పని సరిగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆట ఆడేందుకు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. తెలంగాణలో విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, వైద్యులు తమ బాధ్యతలను అంకిత భావంతో నెరవే ర్చినప్పుడు ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. అలాగే 3వ. స్థాయి సంఘ సమావేశం వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అధ్యక్షతన వ్యవసాయ అనుంబంధ శాఖలపై సమీక్షించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులతో మమేకమై ఆధునిక వ్యవసాయ మెళకువులు, ప్రజలకు ఉపయోగడపే పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. సేంద్రీయ ఎరువుల వైపు ప్రోత్సహించాలన్నారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జెడ్పీ చైర్మన్ సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. సేంద్రీ ఎరువులపై అవగాహన కల్పించి పచ్చరొట్ట, మినుముల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆత్మకూర్ జెడ్పీటిసి ఆర్. శివరంజని, జెడ్పీ డిప్యూటీ సిఇఓ రామ మహేశ్వర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి గోవింద రాజులు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, జిల్లా మర్కఫెడ్ అధికారి సుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ రైస్ యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : ఎఫ్‌సిఐకు ఇవ్వాల్సిన సిఎంఆర్ రైస్‌ను యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు మిల్లర్లను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సిఎంఆర్ రైస్‌పై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో రైస్ మిల్ చొప్పున ఎఫ్‌సిఐకి ఇవ్వాల్సిన బియ్యంపై ఆయన సమీక్ష చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని, ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన మిల్లర్లు మాకు సరిపడ ధాన్యం గోదాములు లేవని, గోదాములు చూపించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. అవసరమైన గోదాములు, స్థలము చూపిస్తామని, రాత్రి, పగలు మిల్లింగ్ ఆడించి బియ్యం త్వరగా ఎఫ్‌సిఐకి ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సివల్ సప్లై అధికారి కొండల్‌రావు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌లో భాగంగా ఆయన డిఎఫ్ఓ నవీన్, ఇతర అధికారులతో కలిసి ఆత్మకూర్ మండలం పిన్నంచెర్ల గ్రామ పంచాయతీలో పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి పనితనం, ప్రదర్శన సూచికలను పరిశీలించారు. హరిత హారం, సెగ్రిగేషన్ షెడ్, కార్యాలయ రికార్డులు, నర్సరీలు పరిశీలించారు..

ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాటు చేయాలి

- నెల్లికొండ మార్కెట్ యార్డు పరిశీలన
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశం

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ముందస్తు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ పాయింట్, ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ముం దస్తు ఏర్పాట్ల కోసం జిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన 792 పోలింగ్ కేంద్రాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, ఈవిఎంల రిసీవింగ్, భద్రత తదితర అంశాలను, ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబం ధించిన భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను తదితర అంశాల ముందస్తుపై అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్ యార్డులో ఉన్న గన్నీ బ్యాగులు, మార్కెటింగ్ శాఖ పరికరాలు, వరి ధాన్యాన్ని జిల్లాలోని ఇతర మార్కెట్ యార్డు గోదాములకు తరలించాలని జిల్లా మార్కెట్ అధికారిని బాలమణికి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీఓ వెంకటరెడ్డి, ఇన్‌ఛార్జీ సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై బాలరాజ్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డిటేలు సుదర్శన్ రెడ్డి, కిరణ్ తదితరులు ఉన్నారు.

నాగర్ కర్నూల్ ఆర్డీఓగా వెంకట్ రెడ్డి

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్‌లో పని చేస్తున్న కుంచాల వెంకట్ రెడ్డి పదోన్నతిపై నాగర్ కర్నూల్ ఆర్డీఓగా బదిలీపై వచ్చారు. ముందుగా ఆయన కలెక్టర్ ఉదయ్ కుమార్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈయనకు కార్యాలయ ఏఓ ముజఫర్ అలీతోపాటు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

జవహార్ నవోదయకు ఆన్‌లైన్ దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లాలోని వట్టెం జవహార్ నవోదయ విద్యాలయంలో 6వ. తరగతి ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5వ. తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో 6వ. తరగతి వట్టెం జవహార్ నవోదయలో ప్రవేశం కోసం విద్యార్థులకు 2024 జనవరి 20వ. తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు ఈ నెల 10 చివరి తేదీ అని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ పోర్టల్ ఎన్‌విఎస్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ.జిఓవి.ఇన్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఓటింగ్ యంత్రాల పని తీరుపై ప్రచారం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పని తీరుపై జిల్లాలో అధికారులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈవిఎంలపై ప్రతి గ్రామం, వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అందులో ఈవిఎంలు అమర్చి ప్రజల వద్దకే వెళ్లి ఓటు ఏవిధంగా వేయాలని, ఈవిఎం పని తీరు, అనుమానాలను నివృత్తి చేస్తున్నారు. మొబాయిల్ వాహనం వెంట తెలంగాణ సాస్కృతిక కళాకారులు ఉండి తమ ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ఓటు వేయిస్తున్నారు. ప్రత్యేక మొబాయిల్ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐడిఓసిలో రూ. నెం. 10లో ఒక అవగాహన కేంద్రంను ఏర్పాటు చేశారు. ప్రజావాణికి, ఇతర జిల్లా కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదు దారులు, ప్రజలు ఐడిఓసిలో ఏర్పాటు చేసిన అవగామన కేంద్రంలో ఈవిఎం ద్వారా ప్రయోగ నమూనా ఓటు వేసి తన ఓటు తాను వేసిన గుర్తుకే పడుతుందని నిర్ధారణ చేసుకుంటున్నారు. ఈవిఎంల పని తీరుపై మొబాయిల్ వాహనాల ద్వారా అవగాహన కల్పించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం పెద్దకుట్ర

- ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం
- ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రజలవే వీటిని కాపాడేది కాంగ్రెస్సే
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఒక పెద్ద కుట్ర అని, ఆర్టీసీ ఆస్తులను స్వాధీనం చేసుకోడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రజల ఆస్తులని, వీటన్నింటిని కాపాడే బాధ్యత తమదే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల కోసం వెంపర్లాడుతున్న సిఎం కేసిఆర్ ప్రభుత్వాన్ని ఎంత త్వరగా దించితే ప్రజలు అంత మంచిదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చేయాలని కోరినప్పుడు సిఎం కేసిఆర్ వ్యక్తిగతంగా దుర్భాషలాడారని గుర్తు చేశారు. 2023-24లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ భయంతోనే కేసిఆర్ విలీన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆర్టీసీకి ఆస్తులు కూడ బెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఆర్టీసీ ఆస్తులను బిఆర్ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టడానికి చూస్తే రోడ్లపైకి వస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ ఆస్తుల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడం చేస్తుందన్నారు. 1978లో ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చిన సమయంలో ఇంటికో దీపం, ఊరికో బస్సు నినాదంతో ఊరూరికి బస్సు వేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టిదేనన్నారు. భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేయకుండా, సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా ఉన్నందునే ఇంత పెద్ద నష్టం జరిగిందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వార్షిక మెయింటెనెన్స్‌కు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో వరదలు ముంచెత్తాయన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, కోటయ్య, హ బీబ్ తదితరులు ఉన్నారు.

అయ్యవారిపల్లి అభివృద్ధికి మేఘారెడ్డి సహాయం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : అయ్యవారిపల్లి గ్రామ అభివృద్ధికి గతంలో తూడి మేఘారెడ్డి ఇచ్చిన హామీ మేరకు ముస్లిం సహోదరుల ఈద్గా, స్మశాన వాటిక చుట్టూ ఫెన్సింగ్ కోసం రూ. 50వేలను మంగళవారం అడ్వాన్స్‌గా ఇచ్చి పనులు ప్రారంభించారు. మిగిలిన డబ్బులు పనులు నడిచే వివిధ దశల్లో అందచేస్తారని పెబ్బేరు మండల నాయకులు, మేఘా రెడ్డి ప్రధాన అనుచరులు వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొని అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేశారు.



పదేళ్ల తర్వాత రీ - ఎంట్రీ

ఇచ్చిన పేసర్..

ఆ ఇద్దరూ ఔట్

వెస్టిండీస్ పర్యటనలో భారత జట్టు ప్రయోగాలను కొనసాగిస్తోంది. మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో యువ ఆటగాళ్లకే విరివిగా అవకాశాలిస్తోంది. భారత్, వెస్టిండీస్ మధ్య ట్రినిడాడ్ వేదికగా జరుగుతున్న నిర్ణయాత్మక మూడో వన్డేలోనూ మేనేజ్మెంట్ ప్రయోగాలు కొనసాగించింది. పేసర్ జైదేవ్ ఉనాద్కట్‌కు తుది జట్టులో చోటు కల్పించింది. టెస్టు సిరీస్లో మ్యాచ్ ఆడిన ఉనాద్కట్కు ఎట్టకేలకు చివరి వన్డేలో అవకాశం లభించింది. దాంతో, ఈ సౌరాష్ట్ర పేసర్ పదేళ్ల తర్వాత వన్డేల్లో ఆడుతున్నాడు. అతను 2013లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. తొలి వన్డేలో యంగ్ గన్సుకు బ్యాటింగ్లో ప్రమోషన్ ఇచ్చిన మేనేజ్మెంట్.. రెండో మ్యాచ్లో సీనియర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీకి రెస్ట్ ఇచ్చింది.

న్యూజిలాండ్ జట్టుకు శుభవార్త..

బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టిన కేన్ మామ

వన్డే వరల్డ్ కప్ ముందు న్యూజిలాండ్ జట్టుకు శుభవార్త. గాయం నుంచి కోలుకుంటున్న మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టాడు. నెట్స్లో సాధన చేస్తున్న వీడియోను అతను తన ఇన్స్టాగ్రామ్లో ఈరోజు పోస్ట్ చేశాడు. దానికి 'చాలా రోజుల తర్వాత నెట్స్లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం సంతోషంగా ఉంది' అని క్యాప్షన్ రాశాడు. ఆ వీడియోలో విలియమ్సన్ ఏమాత్రం ఇబ్బంది పడకుండా అన్ని రకాల షాట్లు ప్రాక్టీస్ చేశాడు.

వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలని ఉందని అతను ఇప్పటికే ఆశాభావం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అనుకున్నట్టుగానే వేగంగా కోలుకుంటున్న అతను బ్యాట్ పట్టడంతో న్యూజిలాండ్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. న్యూజిలాండ్ జట్టు గొప్ప కెప్టెన్లలో ఒకడైన కేన్ విలియమ్సన్ క్రికెట్‌కు దూరమైన ఐదు నెలలపైనే కావొస్తోంది. పదహారో సీజన్ ఐపీఎల్ ఆరంభ పోరులో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్లో విలియమ్సన్ గాయపడ్డాడు. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ కొట్టిన బంతని బౌండరీ వద్ద ఆపడానికి ప్రయత్నించి కింద పడిపోయాడు. కుడి మోకాలికి బలమైన గాయం కావడంతో నొప్పితో విలవిలలాడుతూ మైదానం వీడాడు. కుడి కాలు బెణికిందని స్కానింగ్ తీసిన వైద్యులు చెప్పడంతో ఈ స్టార్ ఆటగాడు షాక్ తిన్నాడు. దాంతో, అర్ధాంతరంగా స్వదేశానికి పయనమయ్యాడు. అక్కడ ఈమధ్యే దెబ్బతిన్న కుడి మోకాలికి సర్జరీ చేయించుకున్నాడు. ఈ ఏడాది వన్డే వరల్డ్ కప్ అక్టోబర్ 5న భారత గడ్డపై మొదలవ్వనుంది. ఇప్పటికే ఈ మెగాటోర్నీకి 10 జట్లు పోటీలకు అర్హత సాధించాయి. వరల్డ్ కప్ షెడ్యూల్ కూడా ఎప్పుడో వచ్చేసింది. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి కివీస్ అభిమానులంతా విలియమ్సన్ త్వరగా కోలువాలని ప్రార్థించారు. ఎందుకంటే..? 2019 వరల్డ్ కప్‌లో విలియమ్సన్ కివీసును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అయితే.. అనూహ్యంగా సూపర్ ఓవర్‌లో బ్యాక్కాప్స్ ఇంగ్లండ్ చేతిలో ఓటమిపాలైంది.దాంతో, ఈసారి ఎలాగైనా వరల్డ్ కప్ ట్రోఫీని అందుకోవాలని న్యూజిలాండ్ పట్టుదలతో ఉంది. విలియమ్సన్ ఆలోపు ఫిట్‌నెస్ సాధిస్తే కివీస్‌కు కష్టాలు తొలగినట్టే. అనుభవజ్ఞుడైన ఈ స్టార్ ఆటగాడు ఆ జట్టు మిడిలార్డర్లో ఎంతో కీలకం కానున్నాడు. అతను గనుక జట్టులోకి వస్తే.. ఈసారి న్యూజిలాండ్ టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగనుంది.

యూటర్న్ ప్రసక్తే లేదు..

స్టోక్స్ మళ్లీ మెసేజ్ చేస్తే డిలీట్ చేస్తా: ఇంగ్లండ్ ఆల్‌రౌండర్

సొంతగడ్డపై అసమాన పోరాటంతో ఇంగ్లండ్ జట్టు యాషెస్ సిరీస్‌ను డ్రా చేసుకుంది. అయితే.. సీనియర్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ యాషెస్ సిరీస్తో అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలకగా సీనియర్ స్పిన్నర్ మోయిన్ అలీ కూడా అతడి బాటనే అనుసరించాడు. టెస్టు క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఈ ఆల్ రౌండర్ వెల్లడించాడు. సోమవారం ముగిసిన ఐదో టెస్టు అనంతరం అలీ తన నిర్ణయాన్ని మరోసారి వెల్లడించాడు. ఈసారి తన రిటైర్మెంట్ విషయంలో యూటర్న్ తీసుకునే ప్రసక్తే లేదని.. కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి మళ్లీ మెసేజ్ వస్తే ఈసారి కచ్చితంగా దాన్ని డిలీట్ చేస్తా అని పేర్కొన్నాడు. వాస్తవానికి చాన్నాళ్ల ముందే అలీ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నాడు.. అయితే.. కెప్టెన బెన్‌స్టోక్స్, కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్ స్పెషల్ రిక్వెస్ట్ వల్ల తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. యాషెస్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ స్పిన్నర్ జాక్ లీచ్ గాయపడ్డాడు. దాంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కెప్టెన్, కోచ్.. అభ్యర్థన మేరకు మోయిన్ అలీ టెస్టు క్రికెట్లో రీ-ఎంట్రీ ఇచ్చాడు. తాజా సిరీస్లో 4 మ్యాచ్లాడిన అలీ 180 పరుగులతో రాణించడమే కాకుండా 9 వికెట్లు పడగొట్టాడు. ఆఖరి మ్యాచ్ అనంతరం మోయిన్ మాట్లాడుతూ.. 'విజయంతో సిరీస్ ముగించడం సంతోషంగా ఉంది. యాషెస్ ప్రారంభానికి ముందు తిరిగి టెస్టు క్రికెట్లోకి రావాల్సిందిగా స్టోక్స్ కోరాడు. ముందు తిరస్కరించా.. కానీ స్టోక్స్ నా మాట వినలేదు.

భారీ ఆదాయంపై కన్నేసిన బీసీసీఐ..

టైటిల్ స్పాన్సర్ రైట్స్ టెండర్లకు పిలుపు

భారత క్రికెట్ బోర్డు మరోసారి భారీ ఆదాయంపై కన్నేసింది. టైటిల్ స్పాన్సర్ రైట్స్‌కు బీసీసీఐ టెండర్లను ఆహ్వానిం చింది. ప్రముఖ కంపెనీల నుంచి దరఖా స్తులు కోరుతున్నట్టు ఓ ప్రకటనలో తెలిపిం ది. జీఎస్టీతో కలిపి రూ.లక్ష చెల్లించిన వాళ్లకు మాత్రమే ఇన్విటేషన్ టు టెండర్ ఫామ్ ఓపెన్ అవుతుందని వెల్లడించింది. ఒకవేళ టెండర్ దక్కకుంటే కట్టిన డబ్బులు వాపసు ఇవ్వబోమని, ఈ టెండర్ దరఖాస్తు ఆగస్టు 21 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని నోటిఫికేషన్లో బీసీసీఐ స్పష్టం గా పేర్కొంది. ఆసక్తికల కంపెనీలు పేమెంట్ వివరాలను titlesponsor.ittbcci.tv మెయిల్‌కు చేయాలని సూచించింది. స్పాన్సర్‌షిప్ దక్కించుకున్న కంపెనీ ఇకనుంచి బీసీసీఐ అన్ని కార్యక్రమాలకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించ నుంది. ఈమధ్యే భారత జట్టు జెర్సీ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సంస్థకు కట్టబెట్టింది. అంతుకుమందు పదహారో సీజన్ ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిపుకు టాటా గ్రూప్‌కి కట్టబెట్టడం , తొలిసారి నిర్వహించిన మహిళల ప్రీమియర్ లీగ్ మీడియా హక్కులను వైకోమ్ సంస్థకు అమ్మడం ద్వారా బీసీసీఐకి కోట్లలో ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే.

జోడి మరోసారి స్క్రీన్‌పై మెరవనుందా ?

వెండితెరపై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన అభిమానులు ఉంటారు. అలాంటి ఒక జోడీనే ప్రభాస్-అనుష్కలది. ఇప్పటికే వీళ్లిద్దరూ కలిసి మూడు సినిమాల్లో కనిపించారు. ఇప్పుడు మరోసారి ఈ జంట స్క్రీన్‌పై మెరవనుందనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ వార్త వైరల్‌గా మారడంతో ప్రభాస్, అనుష్కల అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఖుష్ అవుతున్నారు.'బాహుబలి' చిత్రాలను నిర్మించి అందరి ప్రశంసలు పొందారు శోభూ యార్లగడ్డ. ఇప్పుడీ నిర్మాత మరోసారి ప్రభాస్, అనుష్కలతో ఓ భారీ బడ్జెట్ మూవీ ప్లాన్ చేస్తున్నారట. దీనికోసం ప్రభాస్‌తో చర్చలు కూడా జరిపారని ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రాలేదు కానీ, వార్త మాత్రం సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. ఇప్పటికే వీళ్లిద్దరి కాంబోలో వచ్చిన 'బిల్లా', 'మిర్చి', 'బాహుబలి' సిరీస్ సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచి కాసుల వర్షం కురిపించాయి. దీంతో వీరిద్దరూ కలిసి నటిస్తే అది కచ్చితంగా మరో బ్లాక్‌బస్టర్ అవుతుందని భావిస్తున్నారు. ఇక ప్రభాస్‌కు సంబంధించి మరో వార్త కూడా నెట్టింట చక్కర్లు కొడుతోంది. స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ త్వరలోనే ప్రభాస్‌తో ఓ సినిమా ప్లాన్ చేశారట. భారీ బడ్జెట్ మూవీగా దీన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై ఇది రానుందని టాక్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో లోకేశ్ కనగరాజ్ మాట్లాడుతూ.. తాను 'లియో' షూటింగ్‌తో బిజీగా ఉన్నానని.. అది పూర్తి కాగానే ప్రభాస్‌తో తీసే సినిమాపై క్లారిటీ ఇస్తానని అన్నారు. ఇక 'లియో' షూటింగ్ ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమా నిర్మాణానంతర పనులు అయ్యాక ప్రభాస్ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్ నటిస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్‌తో కలిసి 'సలార్' చేస్తున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు సందడి చేశాయి. వీటితో పాటు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' మూవీకి ఓకే చెప్పిన విషయం తెలిసిందే.

మనం సినిమా

manamcinema

ధనుష్‌కు జోడీగా బుట్టబొమ్మ

డీ50 కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం అరుణ్ మథేశ్వరన్ డైరెక్షన్‌లో కెప్టెన్ మిల్లర్ చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇప్పటివరకు హీరోగా, సింగర్‌గా అలరించిన ధనుష్ డైరెక్టర్‌గా కూడా మారాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. స్వీయ దర్శకత్వంలో డీ50వ సినిమా చేస్తున్నాడు. ఇటీవలే డీ50 షూటింగ్ షురూ అయింది. ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తూ.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ధనుష్ ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. కాగా ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ రోల్లో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. డీ50లో బుట్టబొమ్మ ఫేం అనిఖా సురేంద్రన్ హీరోయిన్‌గా నటించనుంది. చైల్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన అనిఖా సురేంద్రన్ తక్కువ టైంలోనే ధనుష్ లాంటి స్టార్ హీరోతో కలిసి నటించే ఛాన్స్ కొట్టేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి అనిఖా సురేంద్రన్ ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నది తెలియాల్సి ఉంది. అనిఖా సురేంద్రన్ ప్రస్తుతం మలయాళంలో దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్ పోషిస్తోన్న కింగ్ ఆఫ్ కోట చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. మరో మలయాళ సినిమాతోపాటు రెండు తమిళ సినిమాలు కూడా చేస్తోంది.

మ్యూజిక్ లవర్స్ గెట్ రెడీ..

ఏఆర్ రెహమాన్ పొన్నియన్ సెల్వన్ అప్‌డేట్

మణిరత్నం -ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ కాంబినేషన్లో సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీ ప్రాజెక్టులు మ్యూజికల్ హిట్స్ నిలిచాయి. కాగా ఏఆర్ రెహమాన్ ప్రస్తుతం ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమాకు సంగీతం అందిస్తున్నాడని తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించాడు. పొన్నియన్ సెల్వన్ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ పార్టు ఏను త్వరలోనే విడుదల చేస్తున్నట్టు తెలియజేశాడు. అయితే ఏ రోజు అనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు.

రవితేజ టైగర్ నాగేశ్వరరావు విడుదలపై పుకార్లు..

మేకర్స్ క్లారిటీ

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి టైగర్ నాగేశ్వర రావు. పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన టైగర్ నాగేశ్వర్ రావు లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీ విడుదల వాయిదా పడుతుందంటూ పుకార్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. టైగర్ నాగేశ్వరరావు అక్టోబర్ 20న విడుదల కావడం లేదంటూ.. నిరాధారమైన పుకార్లు వస్తున్నాయి. ఇలాంటి పుకార్లను నమ్మొద్దు. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందించేందుకు చాలా కష్టపడుతున్నాం. సినిమా ముందుగా అనుకున్న తేదీనే రిలీజ్ కానుందని తెలియజేస్తూ.. మేకర్స్ నోట్ విడుదల చేశారు. ఈ చిత్రంలో రేణూదేశాయ్ హేమలత లవణం రోల్లో నటిస్తోంది. 1970స్ కాలంలో స్టూవర్టుపురంలో పాపులర్ దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వరరావు జీవిత కథ నేపథ్యంలో టైగర్ నాగేశ్వరరావు తెరకెక్కుతుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.